Follow: @ANNTELUGU

ANN తెలుగు

01-03-2025

# మహా పత్రిక

శనివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 58 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## దేశ రక్షణలో తెలంగాణదే కీ రోల్

రక్షణశాఖ విభాగాలు, పరిశ్రమలు ఇక్కడే

యువతీయువకులపైనా దేశ రక్షణ బాధ్యత

సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

గచ్చిబౌలిలో విజ్ఞాన్ వైభవ్ 2కే ప్రదర్శన ప్రారంభం

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ రాక

వివరాలు 2లో..

టాప్ న్యూస్

### చేరికలు సహజం.. అవేమి పట్టించుకోవద్దు

- పార్టీ కోసం పని చేసే వారికే పదవులు
- విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి సీతక్క



05

### ఫేక్ న్యూస్ ప్రచారం చేయొద్దు

క్రిప్టో కరెన్సీ ఆరోపణలపై మిల్కీ బ్యూటీ తమన్నా



02

### మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నాం

ఇంటర్నేషనల్ ఉమెన్ సమ్మిట్ లో మంత్రి కొండా సురేఖ



03

# జోష్ తో.. పనిచేద్దాం



రాహుల్ ను ప్రధానిగా చూద్దాం

మన సక్సెస్ స్టోరీలు దేశానికే ఆదర్శం

మంచి చెవిలో చెబుతున్నారు

చెడు బయట చెబుతున్నారు

కాంగ్రెస్ క్యాడర్ పై సీఎం రుస రుస

పదవులు తీసుకున్న వారు సైలెంట్ అయ్యారు..

రానివారు రాలేదన్న బెంగతో ఉన్నారు

డైరెక్టర్ పదవులు, స్థానిక పదువులు భర్తీ చేస్తాం

వివరాలు 3లో

### ప్రజలే దేవుళ్ళు... వారి కోసం పని చేయండి

- పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- ఆర్భాటాల ద్వారా ప్రజలకు దూరం కావద్దు
- నా బ్యాగులు మోయవద్దు.. స్టేషన్ కు రావొద్దు
- పని చేసిన వారికి గుర్తింపు దక్కాల్సిందే
- తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటే
- టీపీసీసీ కార్యవర్గంలో ఇంచార్జీ మీనాక్షి నటరాజన్



**హైదరాబాద్, మహా :** పదవులు రాలేదని కాంగ్రెస్ నేతలు ఎవరూ నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని, పనిచేసే వారిని పార్టీ గుర్తిస్తుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా పదవులు వస్తాయన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. "నాలుగైదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చాం. పార్టీలో నమ్మకంగా ఉన్నవారికి ఉన్నత పదవులు ఇచ్చాం. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నాం. మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఫీడ్‌బ్యాక్ తీసుకొని పదవులు ఇస్తాం. ప్రస్తుతం రెండేళ్ల కాలానికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం. మార్చి 10 లోపు జిల్లాల వారీగా ఇన్‌ఛార్జి మంత్రులు నామినేటెడ్ పదవులకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలి" అని ఆదేశించారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసే వరకూ మనం విశ్రమించొద్దు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవద్దు. రాహుల్ ప్రధాని అయితే, దేశం అభివృద్ధి అవుతుంది. కాంగ్రెస్‌కు తక్కువ.. ఎక్కువ.. అనే తారతమ్యాల్లేవు. అనుభవజ్ఞులైన ఇద్దరిని ఇప్పటికే రాజ్యసభకు నామినేట్ చేశాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. రాష్ట్రంలో కులగణన అనేది అతిపెద్ద కార్యక్రమం. దేశంలోనే అత్యధిక పన్నులు కడుతున్న రాష్ట్రం తెలంగాణ. కష్టపడి పనిచేసే వారికి అవకాశాలు ఇవ్వాల్సిన బాధ్యత పార్టీపైనే ఉంటుంది" అన్నారు.

మిగతా 5లో



### మేం 'పింక్ బుక్' రాస్తున్నాం..

ఎవరినీ వదలం.. ఎమ్మెల్సీ కవిత స్ట్రాంగ్ వార్నింగ్

**మహా, హైదరాబాద్:** 'బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రత్యర్థి పార్టీల నేతలకు, అధికారులకు వార్నింగ్ ఇచ్చారు. మేం పింక్ బుక్ రాస్తున్నాం. కార్యకర్తలపై దాడులు చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టబోం' అని హెచ్చరించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో శుక్రవారం బీసీల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.

వివరాలు 3లో



### దమ్ముంటే నిధులు తీసుకురా

అంతేకాని.. విమర్శలు వద్దు.. కిషన్ రెడ్డికి మహేశ్ కుమార్ స్ట్రాంగ్ కౌంటర్

వివరాలు 3లో



### మాజీ మంత్రి హరీష్ రావుపై మరో కేసు నమోదు

- బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్

వివరాలు 3లో

## వరంగల్ కు ఎయిర్ పోర్ట్

ఫలించిన రాష్ట్ర సర్కారు ప్రయత్నం

చొరవచూపిన కేంద్రమంత్రి రామ్మోహన్

త్వరితగతిన పనులు చేపట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీకి మంత్రి ఆదేశం

హర్షం వ్యక్తం చేసిన మంత్రులు కోమటిరెడ్డి, కొండా సురేఖ




**హైదరాబాద్, మహా :** వరంగల్ జిల్లా మామునూరులో కొత్త విమానాశ్రయం నిర్మాణానికి కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్ట్ అభివృద్ధిపై గత కొంతకాలంగా కొనసాగుతున్న కసరత్తులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మామునూరును విమానాశ్రయంగా అభివృద్ధి చేయాలని గతంలోనే ప్రతిపాదనలు పంపి ప్రయత్నాలు చేస్తుండగా, తాజాగా కేంద్రం దీనికి అంగీకారం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మామూనూరు ఎయిర్ పోర్ట్ ఆపరేషన్స్ కు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కి.మీ పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదని గతంలో జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. జీఎంఆర్ ప్రత్యేకంగా చర్చలు జరిపారు. దీంతో మామునూరుకు జీఎంఆర్ అంగీకారం తెలిపింది. జీఎంఆర్ అంగీకారం తెలపడంతో విమానాశ్రయం పనులు చేపట్టేందుకు పౌరవిమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీని రామ్మోహన్ నాయుడు ఆదేశించారు.

వివరాలు 3లో

### భార్య టార్చర్ భరించలేక.. ఆత్మహత్య చేసుకున్న టీసీఎస్ మేనేజర్

మిగతా 5లో



## 2026 తర్వాత.. నియోజకవర్గాల పునర్విభజన

రాష్ట్రాల వారీగా పెరిగే సీట్లివే

**హైదరాబాద్, మహా :** దేశ వ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన 2026లో జరగాల్సి ఉంది. ఈ భారీ ప్రక్రియ తర్వాత రాష్ట్రాల్లో లోక్ సభ, అసెంబ్లీ సీట్లలో పెను మార్పులు రాబోతున్నాయి. ఇందులో అత్యధికంగా ఉత్తరాది రాష్ట్రాలు లబ్ది పొందడం ఖాయంగా తెలుస్తోంది. జనాభా ఆధారంగా జరిగే పునర్విభజన కారణంగా దక్షిణాది రాష్ట్రాలకు భారీ నష్టం తప్పదన్న అంచనాలు ఉన్నాయి. దీంతో ఇప్పటికే ఆ మేరకు భయాలు మొదలయ్యాయి. అయితే కేంద్రం అంచనాల ప్రకారం వివిధ రాష్ట్రాల్లో పెరిగే సీట్ల సంఖ్య ఇలా ఉంది.

వివరాలు 3లో

### మహా శివరాత్రి ఆదాయంలో వేములవాడ రాజన్న రికార్డు

కోటి 31లక్షల 89వేల ఆదాయం

కోడె మొక్కుల ద్వారా 45 లక్షల 83 వేలు, ప్రసాదాల ద్వారా 57 లక్షల 12 వేల ఆదాయం



మిగతా 2లో

### పుప్పాల గూడలో అగ్నిప్రమాదం

పొగతో ఊపిరాడక ముగ్గురు మృతి

మరో ఐదుగురికి తీవ్ర గాయాలు



వివరాలు 5లో

### ప్రతి నియోజకవర్గంలో మినీ ఇండస్ట్రియల్ పార్క్

మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, మహా :** రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తామని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.



వివరాలు 3లో

### బద్రీనాథ్ లో విరిగిపడిన మంచుచరియలు

- చిక్కుకున్న 41 మంది కార్మికులు



2లో

# దేశ రక్షణలో.. తెలంగాణదే కీ రోల్



**మహా, హైదరాబాద్:** దేశ రక్షణలో తెలంగాణదే ప్రధాన పాత్ర అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం గచ్చిబౌలి స్టేడియంలో విజ్ఞాన్ వైభవ్ 2కే 25 ప్రదర్శనను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో కలిసి సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీవీరామన్, అబ్దుల్ కలాం విగ్రహాలకు రాజ్ నాథ్, రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్ మాట్లాడుతూ.. దేశ రక్షణలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తున్నదని అన్నారు. ఇప్పటికే రక్షణ శాఖకు సంబంధించి విభాగాలు, పరిశ్రమలు హైదరాబాద్ లో ఉన్నాయని తెలిపారు. సైన్స్ ఎగ్జిబిషన్‌తో నిత్యం లక్షలాది మందికి అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు. సాంప్రదాయ ఇంజనీరింగ్‌కు తోడ్పాటును ఇచ్చేందుకు డిఫెన్స్ ఎగ్జిబిషన్ ఎంతగానో ఉపయోగపడుతోందని అన్నారు. రక్షణ శాఖ దేశాన్ని కాపాడంలో కీలక పాత్ర వహిస్తుందని.. అదేవిధంగా దేశ రక్షణ బాధ్యత యువతపై ఉందని అన్నారు. మిస్సైల్స్ తయారీ చేసే పరిశ్రమలు డీఆర్డీఎల్, బీడీఎల్, డీఆర్డీవో, మిధానీ మన దగ్గర రాష్ట్రంలోనే ఉడటం సంతోషకరమని అన్నారు. బెంగళూరు తరహాలో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రక్షణ శాఖ కారిడార్లు ఏర్పాటు చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం కోరారు. కాగా, నేటి నుంచి మూడు రోజుల పాటు జరిగే ఈ డిఫెన్స్ ఎగ్జిబిషన్‌లో దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో సాధించిన ప్రగతిని వివరించనున్నారు. త్రివిధ దళాలపై యువతకు అవగాహన కల్పించనున్నారు. మూడు రోజుల పాటు ప్రదర్శన ఈ ప్రదర్శనలో డీఆర్‌డీఓ, ఎరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా, కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సెలెన్స్ సంయుక్తంగా రక్షణ రంగ ఉత్పత్తుల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇందులో 200 స్టాల్స్ ఏర్పాటు చేశారు. స్కూల్స్, ఇంజనీరింగ్ విద్యార్థులతోపాటు 30వేల మందికి ఈ ప్రదర్శన చూసేందుకు పేర్లు నమోదు చేసుకున్నారు. ప్రదర్శనలో యుద్ధ పరికరాల పనితీరు, వాటి తయారీ పరిజ్ఞానం గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. మార్చి 1,2 తేదీల్లో సాధారణ ప్రజలకు ప్రదర్శన సందర్శించేందుకు అవకాశం కల్పించారు. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ లపై పరిజ్ఞానంతో పాటు ఈ రంగాల్లో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పిస్తారు.


# జోష్ తో.. పనిచేద్దాం



**హైదరాబాద్, మహా :** పదవులు రాలేదని కాంగ్రెస్ నేతలు ఎవరూ నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని, పనిచేసేవారిని పార్టీ గుర్తిస్తుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా పదవులు వస్తాయన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ''నాలుగైదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చాం. పార్టీలో నమ్మకంగా ఉన్నవారికి ఉన్నత పదవులు ఇచ్చాం. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నాం. మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఫీడ్‌బ్యాక్ తీసుకొని పదవులు ఇస్తాం. ప్రస్తుతం రెండేళ్ల కాలానికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం. మార్చి 10 లోపు జిల్లాల వారీగా ఇన్‌ఛార్జి మంత్రులు నామినేటెడ్ పదవులకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలి'' అని ఆదేశించారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసే వరకూ మనం విశ్రమించొద్దు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవద్దు. రాహుల్ ప్రధాని అయితే, దేశం అభివృద్ధి అవుతుంది. కాంగ్రెస్‌కు తక్కువ.. ఎక్కువ.. అనే తారతమ్యాల్లేవు. అనుభవజ్ఞులైన ఇద్దరిని ఇప్పటికే రాజ్యసభకు నామినేట్ చేశాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. రాష్ట్రంలో కులగణన అనేది అతిపెద్ద కార్యక్రమం. దేశంలోనే అత్యధిక పన్నులు కడుతున్న రాష్ట్రం తెలంగాణ. కష్టపడి పనిచేసే వారికి అవకాశాలు ఇవ్వాల్సిన బాధ్యత పార్టీపైనే ఉంటుంది'' అన్నారు.

# నేను సైన్స్ విద్యార్థినే..

- కొన్నాళ్లు సైన్స్ అధ్యాపకుడిగా పనిచేశా
- కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్





**మహా, హైదరాబాద్ :** 'నేను సైన్స్ విద్యార్థినే.. కొన్నాళ్లపాటు తాను సైన్స్ అధ్యాపకుడిగా పని చేశా'నని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా డీఆర్‌డీవో విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన ప్రదర్శనకు కేంద్ర రక్షణమంత్రి హాజరై ప్రసంగించారు. నోబెల్ గ్రహీత సర్ సీవీ రామన్ ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నారని.. ఆయన గౌరవార్థం ఏటా ఈరోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని గుర్తు చేశారు. ప్రస్తుతం వ్యవసాయంతో పాటు అన్ని రంగాల్లో సైన్స్ ముఖ్యపాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. తాను కూడా సైన్స్ విద్యార్థినేనని.. కొన్నాళ్లు సైన్స్ అధ్యాపకుడిగా కూడా పనిచేసినట్లు పునరుద్ఘాటించారు. సైన్స్ వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులు గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులనుద్దేశించి ప్రసంగించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మానవ పరిణామ క్రమాన్ని, సైన్స్ అభివృద్ధిని విద్యార్థులు అధ్యయనం చేయాలని సూచించారు. ఇన్నోవేషన్, దేశ ప్రగతిలో విద్యార్థులదే కీలకపాత్రన్న ఆయన.. అందుకనుగుణంగా కొత్త ఆవిష్కరణలకు అలవాటుపడాలని పిలుపునిచ్చారు.

## కిషన్‌రెడ్డి వల్లే రాష్ట్రానికి ప్రాజెక్టులు రావడంలేదు

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వల్లే రాష్ట్రానికి ప్రాజెక్టులు రావడంలేదని.. తెలంగాణ పాలిట ఆయన సైంధవుడిలా మారారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వం తీరుపైనా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కిషన్ రెడ్డి వల్లే రాష్ట్రానికి మెట్రో ప్రాజెక్టు అనుమతి లభించడంలేదన్నారు. ''మీరు ప్రత్యేకంగా తెలంగాణకు తీసుకొచ్చిన ప్రాజెక్టు ఏంటో చెప్పండి కిషన్ రెడ్డి గారూ.. నోరు వేసుకొని బెదిరిస్తే భయపడేవారు ఇక్కడెవరూ లేరు. మెట్రో, ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టులను కిషన్ రెడ్డి అడ్డుకొంటున్నారు. సబర్మతి సుందరీకరణను ప్రశంసించిన కిషన్ రెడ్డి మూసీ ప్రక్షాళన ప్రాజెక్టును మాత్రం వ్యతిరేకిస్తున్నారు. మేం ప్రధాని మోదీ వ్యక్తిగత ఆస్తుల్ని అడగడంలేదు. రాష్ట్రం నుంచి కేంద్రానికి భారీగా పన్నులు వెళ్తున్నాయి. తెలంగాణ చెల్లించిన పన్నుల్లో పావలా కూడా రాష్ట్రానికి రావట్లేదు. కేంద్ర ప్రభుత్వం నిధులన్నీ యూపీ, బిహార్‌లకే ఇస్తోంది'' అని విమర్శించారు.

## రాష్ట్రానికి మీరేం సాధించారో చెప్పండి..?

''తెలంగాణలో ప్రాజెక్టుల గురించి కేంద్రమంత్రి వర్గంలో ఎప్పుడైనా ప్రస్తావించారా?ఇప్పటివరకు ఎన్ని ప్రాజెక్టులను మీరు రాష్ట్రానికి సాధించారు. తెలంగాణ కోసం కేంద్రాన్ని ఏం అడిగారో చెప్పండి. మీరు ప్రస్తావించినవేంటో చెప్పండి. మీకు చిత్తశుద్ధి లేదు. సైంధవ పాత్ర పోషిస్తున్నారు. మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటే ఈ ప్రాజెక్టులన్నింటికీ అనుమతులు తీసుకొని హైదరాబాద్‌కు రావాలి. గతంలో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఎన్ని కోట్ల మందికి ఇచ్చారో చెప్పండి. తెలంగాణలో కేంద్రం ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పండి. రైతులకు నల్ల చట్టాలు తీసుకొచ్చి కేంద్రం వందల మందిని బలితీసుకుంది. మెట్రో నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు ఉన్నాయా అని కిషన్ రెడ్డి అవహేళన చేస్తున్నారు. మేం దిల్లీకి వెళ్లి లిక్కర్ దందాలు చేయడంలేదు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం వెళ్తున్నాం'' అన్నారు.

## భాషను బలవంతంగా రుద్దొద్దు

ఏ రాష్ట్రంపైనా ఒక భాషను బలవంతంగా రుద్దొద్దు. మన మాతృభాష తెలుగు పరిరక్షణకు మేం కట్టుబడి ఉన్నాం. ప్రభుత్వం అన్ని జీవోలను తెలుగులో కూడా ఇస్తోంది. డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో ఎంపీ సీట్లు తగ్గవని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెబుతున్నారు. సీట్లు తగ్గవు అంటున్నారు.. కానీ పెరుగుతాయని మాత్రం ఎక్కడా చెప్పట్లేదు. డీలిమిటేషన్ పేరిట దక్షిణాదికి అన్యాయం చేసేందుకు భాజపా కుట్ర చేస్తోంది. ఉత్తరాదిలో సీట్లు పెంచుకొని ఆ రాష్ట్రాల సీట్లతోనే అధికారంలోకి రావాలని భాజపా చూస్తోంది. ఇప్పటికే నిధులన్నీ ఉత్తరాది రాష్ట్రాలకు ఇస్తూ.. దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారు. సీట్లు రాని దక్షిణాది రాష్ట్రాలను మాత్రం నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తున్నారు'' అని విరుచుకుపడ్డారు. పీసీసీ చీఫ్ అధ్యక్షతన జరిగిన భేటీలో మీనాక్షి నటరాజన్, మంత్రులు, నేతలు పాల్గొన్నారు.

# బద్రీనాథ్‌లో విరిగిపడిన మంచుచరియలు

**మహా :** ఉత్తరాఖండ్ లో పెను ప్రమాదం చోటుచేసుకుంది. గత కొన్ని రోజులుగా ఇక్కడ భారీగా మంచు కురుస్తుండటంతో శుక్రవారం ఉదయం మంచు చరియలు విరిగిపడ్డాయి. వాటికింద పదుల సంఖ్యలో కార్మికులు చిక్కుకుపోయారు. బద్రీనాథ్ ధామ్‌లోని జాతీయహైవేపై ఈ ఘటన చోటుచేసుకుంది. సమాచారమందుకున్న పోలీసులు, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్ఓ) సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. కార్మికులు అక్కడ రోడ్డు నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. బద్రీనాథ్‌కు సమీపంలో ఉన్న మనా గ్రామంలోని బీఆర్ఓ క్యాంప్‌కు సమీపంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. మొత్తం 57 మంది కార్మికులు మంచు చరియల కింద చిక్కుకుపోయినట్లు బీఆర్ఓ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సీఆర్ మీనా వెల్లడించారు. ఇందులో 16 మందిని రక్షించి క్యాంప్‌కు తరలించారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మిగతా 41 మంది కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఘటనాస్థలంలో అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. అయితే, మంచు దట్టంగా కురుస్తుండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోందని బీఆర్ఓ అధికారులు వెల్లడించారు. ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పందించారు. సహాయక చర్యలు వేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే కార్మికులందరినీ కాపాడుతామని తెలిపారు.

# మహా శివరాత్రి ఆదాయంలో వేములవాడ రాజన్న రికార్డు

**కరీంనగర్, మహా :** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని 2 లక్షల 60 వేల మంది భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు వెల్లడించారు. మహా శివరాత్రి పర్వదినాన వేములవాడ రాజన్న ఆలయానికి కోటీ 31 లక్షల 89 వేల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కోడె మొక్కుల ద్వారా 45 లక్షల 83 వేలు, ప్రసాదాల ద్వారా 57 లక్షల 12 వేల ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. భక్తులకు ఐదు లక్షల లడ్డూలను పంపిణీ చేశారు. మూడు రోజుల పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఫిబ్రవరి 26న జరిగిన మహాశివరాత్రి జాతర కోసం తెలంగాణతో పాటు ఏపీ, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ నుంచి భక్తులు తరలివచ్చారు.

# పెట్టుబడులకు స్వర్గధామం తెలంగాణ

## దావోస్ లో రికార్డు స్థాయిలో పెట్టుబడులు ఆకర్షించాం

- కొత్త క్లీన్ అండ్ గ్రీన్ పవర్
- ఎంఎస్ఎంఈ పాలసీలకు అద్భుతమైన స్పందన
- దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి
- వ్యాపార అనుకూల విధానాలు తెలంగాణ లో ఉన్నాయి
- ఢిల్లీలో సీఐఐ ఏర్పాటు చేసిన విందులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**మహా :** పెట్టుబడులకు యువ రాష్ట్రమైన తెలంగాణ స్వర్గధామం లాంటిదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.యూరోపియన్ యూనియన్ అధ్యక్షుడు ఉర్సుల ఓన్ ఢిల్లీ పర్యటన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఢిల్లీలో కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విందు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రతినిధిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు హాజరై భారతదేశ వాణిజ్య అభివృద్ధిలో తెలంగాణ పాత్రను, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను అతిథులకు వివరించారు. సమావేశములో యూరోపియన్ యూనియన్ కమిషన్ సభ్యులు, యూరప్ దేశాల రాయబారులు, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దేశంలోని 28 రాష్ట్రాల్లో వ్యాపార అనుకూల విధానాలు రూపొందించడం, క్షేత్ర స్థాయిలో అమలు చేయడంలో విశేష ప్రతిభ కనబరుస్తూ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందంజలో ఉందని విందు సమావేశానికి హాజరైన యూరోపియన్ యూనియన్ ప్రతినిధి బృందానికి వివరించారు. పాలకులు మారడం సాధారణం, కానీ కొన్నిసార్లు కేవలం మార్పు కోసమే పాత విధానాలు రద్దు చేస్తారు. అయితే తెలంగాణలో పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నంగా ఉందని తెలిపారు. గత రెండు, మూడు దశాబ్దాలుగా ఒక ప్రభుత్వం తర్వాత మరో ప్రభుత్వం వచ్చినప్పటికీ రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడే విధానాలు కొనసాగించబడుతున్నాయి అన్నారు. గత సంవత్సరం క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ గత సర్కారు అమలు చేసిన మంచి విధానాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా కొన్ని కీలకమైన పాలసీల్లో లోటును గుర్తించి అభివృద్ధికి అనుకూలమైన కొత్త విధానాలను అమలు చేస్తున్నామన్నారు. ఇందుకు ఉదాహరణగా చూస్తే.. గ్రీన్ ఎనర్జీ పై ఒక క్లీన్ అండ్ గ్రీన్ పాలసీని ప్రారంభించాం, గత ప్రభుత్వం ఇలాంటి విధానాన్ని రూపొందించలేదు, అయితే ప్రపంచం మొత్తం గ్రీన్ పవర్ వైపు అడుగులు వేస్తూ ఉండడంతో మేము సమగ్ర గ్రీన్ ఎనర్జీ పాలసీని రూపొందించాం, ఈ విధానానికి పరిశ్రమలు, డేటా సెంటర్లు, వినియోగదారుల నుంచి విశేష ప్రశంసలు అందాయన్నారు. తెలంగాణలో "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, పరిశ్రమలకు అవసరమైన నీరు, విద్యుత్తు, పారిశుద్ధ్య వ్యవస్థ, రవాణా వంటి నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దావోస్ లోని ప్రపంచ ఆర్థిక వేదిక సమీట్లో పాల్గొనడం ప్రారంభించాం, గత రెండు ఎడిషన్లలో తెలంగాణ రికార్డు స్థాయిలో పెట్టుబడులను ఆకర్షించిందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం రూపొందిస్తున్న పాలసీలకు పెట్టుబడిదారుల నుంచి విశేష మద్దతు, విశ్వాసానికి దావత్ లో కుదిరిన వ్యాపార ఒప్పందాలు నిదర్శనమన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలంటే వారికి అంతర్జాతీయ ప్రమాణాల స్థాయిలో ప్రతిభావంతులైన మానవ వనరులు అందుబాటులో ఉండాలన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా తీసుకుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే భారత దేశంలోనే మొదటిసారి యువతకు ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ అందించేందుకు "యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ"ని స్థాపించామన్నారు. యూనివర్సిటీలో ప్రతి కోర్సును పరిశ్రమల భాగస్వామ్యంతో రూపొందించాం, వాళ్లే పాఠాలు బోధిస్తారు, ఇది మా స్కిల్ యూనివర్సిటీ ప్రత్యేకత అని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ఐటిఐలను ఆధునికీకరించామని, విద్యార్థులు అత్యాధునిక యంత్రాలతో శిక్షణ పొందేలా కొత్త సిలబస్ అమలు చేస్తున్నట్టు తెలిపారు. ప్రాథమిక విద్యారంగాన్ని కూడా సంస్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ చర్యల ఫలితంగా పిల్లలు చిన్న వయసులోనే స్కిల్స్ అభివృద్ధి చేసుకొని భవిష్యత్తులో దేశ అభివృద్ధికి తోడ్పడే స్థాయికి ఎదగగలుగుతారు అని వివరించారు.

ఈ దేశంలోని ప్రతి రాష్ట్రం పాలసీలు, పాలన, ప్రాధాన్యతలు విషయంలో ప్రత్యేకత తో కూడుకొని ఉంటాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ దేశంలోని ప్రతి రాష్ట్రం ప్రత్యేకమైన పాలసీలు, పాలన, ప్రాధాన్యతలు ఉంటాయని దేశ సమాఖ్య నిర్మాణం ఇందుకు అనుకూలంగా ఉందని తెలిపారు. యూరోపియన్ యూనియన్ సభ్య దేశాలు మీ వ్యాపార, వాణిజ్య ప్రయోజనాలను అభివృద్ధి చేసుకునేందుకు భారత దేశంలోని రాష్ట్రాలతో నేరుగా పని చేసుకునే సౌలభ్యం ఉందని వివరించారు.



# తెలంగాణలో హెల్త్ టూరిజం పాలసీ

### ఫ్యామిలీ డాక్టర్ కల్చర్ మళ్ళీ రావాలి

### పద్మవిభూషణ్ డా.నాగేశ్వర్ రెడ్డి సన్మానకార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్, మహా :** తెలంగాణలో రానున్న రోజుల్లో హెల్త్ టూరిజం పాలసీ తీసుకురానున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఏఐజీ హాస్పిటల్స్ ఛైర్మన్ డా.నాగేశ్వర్ రెడ్డి పద్మవిభూషణ్ అవార్డును పొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి హాజరైన సీఎం.. తెలంగాణలో డిజిటల్ హెల్త్ కార్డులు తీసుకొస్తామని అన్నారు. తెలంగాణలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రతి పేద వాడికి ఆరోగ్యం అందిస్తున్నట్లు సీఎం తెలిపారు. హైదరాబాద్ లో హెల్త్ క్యాంపస్ ఏర్పాటు చేసి అన్ని రకాల వైద్య సదుపాయాలు అందిస్తామని.. అందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. దీనికి డా.నాగేశ్వర్ రెడ్డి సహకారం కావాలని కోరుతున్నామని అన్నారు. డా.నాగేశ్వర్ రెడ్డి వైద్య వృత్తిని ఒక బాధ్యత గా తీసుకున్నారని, అందుకే ఆయన ఇంత సాధించగలిగారని అన్నారు. డాక్టర్ అనే వారు రోగులతో కుటుంబ సభ్యుల మాదిరిగా ఉండాలని, ఫ్యామిలీడాక్టర్ కల్చర్ మళ్ళీ రావాలని, ప్రపంచానికి ఆదర్శంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ తోపాటు మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహా, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి, ఇతర ఎమ్మెల్యేలు, అధికారులు హాజరయ్యారు.

# 2026 తర్వాత నియోజకవర్గాల పునర్విభజన

## రాష్ట్రాల వారీగా పెరిగే సీట్లివే

### 543 నుంచి 848కి పెరగనున్న లోక్ సభ సీట్లు

### జానాభా దామాషా ప్రకారం కాకుండా ఆదాయ ప్రాతిపదిక కావాలంటున్న పార్టీలు



**మహా :** దేశ వ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన 2026లో జరగాల్సి ఉంది. ఈ భారీ ప్రక్రియ తర్వాత రాష్ట్రాల్లో లోక్ సభ, అసెంబ్లీ సీట్లలో పెను మార్పులు రాబోతున్నాయి. ఇందులో అత్యధికంగా ఉత్తరాది రాష్ట్రాలు లబ్ధి పొందడం ఖాయంగా తెలుస్తోంది. జనాభా ఆధారంగా జరిగే పునర్ విభజన కారణంగా దక్షిణాది రాష్ట్రాలకు భారీ నష్టం తప్పదన్న అంచనాలు ఉన్నాయి. దీంతో ఇప్పటికే ఆ మేరకు భయాలు మొదలయ్యాయి. అయితే కేంద్రం అంచనాల ప్రకారం వివిధ రాష్ట్రాల్లో పెరిగే సీట్ల సంఖ్య ఇలా ఉంది. భారత దేశ పటంలో పైన ఉన్న జమ్మూ కాశ్మీర్ లో ఎంపీల సంఖ్య 9కి పెరగబోతోంది. హిమాచల్ ప్రదేశ్ లో 4, పంజాబ్ లో 18, ఉత్తరాఖండ్ లో 7, హర్యానాలో 18, ఢిల్లీలో 13, యూపీలో 143, రాజస్తాన్ లో 50, గుజరాత్ లో 43, మధ్యప్రదేశ్ లో 52, జార్ఖండ్ లో 24, బీహార్ లో 79, ఛత్తీస్ ఘడ్ లో 19, పశ్చిమ బెంగాల్ లో 60, సిక్కింలో 1, అరుణాచల్ ప్రదేశ్ లో 2, అస్సోంలో 21, నాగాలాండ్ లో 1, మణిపూర్ లో 2, మిజోరంలో 1, త్రిపురలో 2, మేఘాలయలో 2, ఒడిశాలో 28, మహారాష్ట్రలో 70, ఏపీ, తెలంగాణలో కలిపి 54, కర్నాటకలో 41, తమిళనాడులో 49, పుదుచ్చేరిలో 1, కేరళలో 20, లక్షద్వీప్ 1, గోవా 2, అండమాన్ లో 1, దాద్రానగర్ హవేలీలో 2 కాబోతున్నాయి. ఇలా చూస్తే మొత్తం సీట్ల సంఖ్య ప్రస్తుతం ఉన్న 543 నుంచి 848కి పెరగబోతోంది. ఇందులో ఒక్క యూపీబీహార్ వాటాయే 222 సీట్లు కానుంది. దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు 165, ఇతర రాష్ట్రాల్లో సీట్లు 461 కాబోతున్నాయి. దీంతో దక్షిణాదికి జరుగుతున్న అన్యాయం ఏంటో ఇట్టే అర్థమవుతోంది. ఈ నేపథ్యంలో దక్షిణాదికి అన్యాయం జరగదంటూ కేంద్రం సన్నాయినొక్కులు నొక్కుతోంది. అయితే దీనికి విరుగుడుగా జనాభా ఆధారంగా కాకుండా ఆయా రాష్ట్రాల నుంచి వచ్చే ఆదాయం ప్రాతిపదికగా ఈ విభజన చేయాలని దక్షిణాది రాష్ట్రాలు కోరుతున్నాయి. దీనిపై కేంద్రం స్పందించడం లేదు. ఈ విషయంపై ఇటీవల తమిళనాడు సీఎంతో పాటు తెలంగాణకు చెందిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లు తమ అభిప్రయాలను వెల్లడించారు. దక్షిణాధిపై పట్టులేని కారణంగానే బీజేపీ నియోజకవర్గాల పునర్విభజనలో ఈ ప్రాంత రాష్ట్రాలకు అన్యాయం జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్న అభిప్రాయాన్ని నేతలు వ్యక్తం చేశారు. జనాభా నియంత్రణ కోసం గతంలో కేంద్రం ఇచ్చిన జనాభా నియంత్రణ కార్యక్రమాన్ని దక్షిణాది రాష్ట్రాలు పాటించడం వల్లే జన సాంద్రత ఈ ప్రాంతంలోని రాష్ట్రాలలో తక్కువగా నమోదైందని, జనాభా దామాషా ప్రకారంగా కాకుండా ఆదాయం ప్రాతిపదికన నియోజకవర్గా పునర్విభజన చేయాలన్న డిమాండ్ తాజాగా తెరపైకి వచ్చింది.

# స్థానికేతర కోట తెలంగాణకే

## 15 శాతం ఓపెన్ కోటా తొలగింపు

### పాత విధానానికి స్వస్తి.. జీవో జారీ చేసిన విద్యాశాఖ




**మహా :** తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ఇంజినీరింగ్, ఫార్మసీ సహా వివిధ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం ప్రభుత్వం కొత్త విధానం తీసుకొచ్చింది. ఇప్పటి వరకు కొనసాగుతున్న 15 శాతం ఓపెన్ కోటాను తొలగించింది. ఆ కోటా సీట్లను తెలంగాణ ప్రాంతానికి చెందిన స్టూడెంట్లు, ఇతర ప్రాంతాల్లో చదివిన వారికి కేటాయించనుంది. దీనికి సంబంధించిన జీవో నంబర్ 15ను విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణా రిలీజ్ చేశారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్, టెక్నాలజీ, ఫార్మసీ, ఫార్మాడీ, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, కంప్యూటర్ అప్లికేషన్, లా, ఎడ్యుకేషన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ తదితర కోర్సుల్లో 85 శాతం స్థానిక తెలంగాణ స్టూడెంట్లకు, 15 శాతం ఓపెన్ కేటగిరి సీట్లలో తెలంగాణతోపాటు ఏపీ స్టూడెంట్స్ పోటీపడే అవకాశం ఉంది. అయితే, ఏపీ, తెలంగాణ విభజన జరిగి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో పాత విధానానికి తెలంగాణ ప్రభుత్వం స్వస్తి పలికింది. స్థానికత, అడ్మిషన్ల విధానంపై రాష్ట్ర ప్రభుత్వం హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం కమిటీ వేసింది. ఈ కమిటీ పలు కోర్సుల్లో అడ్మిషన్లలో స్థానికత అంశంపై పలు రకాల సిఫార్సులను ప్రభుత్వానికి ప్రతిపాదించింది. కమిటీ సూచనలను పరిశీలించిన ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. 85 శాతం సీట్లు పూర్తిగా తెలంగాణ విద్యార్థులకే అలాట్ చేయనుంది. స్థానికత, స్టడీ సర్టిఫికెట్ల ఆధారంగా ఆ సీట్ల అలాట్ ఉంటుంది. 15శాతం సీట్లను తెలంగాణ స్థానికత ఉండి, ఇతర రాష్ట్రాల్లో చదువుకునేవారితో భర్తీ చేయనుంది. అయితే, తెలంగాణలో పదేళ్ల పాటు నివాసం ఉండాలనే షరతును ప్రభుత్వం పెట్టింది. తాజా నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో పనిచేస్తున్న వారికి ఉపయోగపడే అవకాశం ఉంది. దీనికితోడు చదువు కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లే వారికి ఉపయోగపడనుంది.

# కేబీఆర్ పార్కు రోడ్డు విస్తరణకు హైకోర్టుకు స్థానికులు



**మహా :** నగరంలోని కేబీఆర్ పార్కు రహదారి విస్తరణకు సంబంధించి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. రహదారి విస్తరణ వల్ల 306 ఇళ్లు, వ్యాపార సముదాయాలు కోల్పోతున్నామని రోడ్డు నెం 92లో ఉన్న కాలనీ వాసులు పిటీషన్ వేశారు. 100 నుంచి 120 ఫీట్ల వరకు విస్తరణ చేపడుతున్నారంటూ పిటిషనర్లు తెలిపారు. విరించి ఆస్పత్రి చౌరస్తా నుంచి కేబీఆర్ పార్కు మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు విస్తరణ చేయాలని నిర్ణయించారని, రహదారి విస్తరణపై సీఎస్, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చామని కాలనీవాసులు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇళ్లకు, వ్యాపార సముదాయాలకు మార్కింగ్ వేస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. రహదారికి మరోవైపు ప్రభుత్వ భూమి ఉందన్నారు. అటువైపే పూర్తిగా విస్తరణ చేపడితే నష్టం తగ్గుతుందని పిటీషనర్లు కోర్టుకు తెలిపారు. దీనిపై విచారించిన హైకోర్టు మరోసారి జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వాలని పిటీషనర్లను ఆదేశించింది. పిటిషనర్ల వినతి పత్రాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు న్యాయస్థానం ఆదేశిస్తూ పిటీషన్లపై విచారణను ముగించింది.

# మహిళా సాధికారతకు.. కట్టుబడి ఉన్నాం : మంత్రి సురేఖ



**మహా :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళా సాధికారతకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఉమెన్ ఎంపవర్‌మెంటుకి అనువైన వాతావరణాన్ని సృష్టించడానికి సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పునరుద్ఘాటించారు. ఉమెన్స్ ఇంటర్నేషనల్ సమ్మిట్ ఆన్ ఆంట్రప్రెన్యూర్ అండ్ బీ 2 బీ ఎక్స్‌పో 2025లో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మట్లాడుతూ చారిత్రక నాయకురాలు రాణి రుద్రమ దేవి నుంచి మొదలుకొని నేటి వ్యాపారవేత్తల వరకు మహిళలు సమాజానికి వెన్నెముకగా ఉన్నారన్నారు. వారి సాధికారత సామాజిక పురోగతి మాత్రమే కాదని, ఆర్థిక వృద్ధికి కీలకమని వివరించారు. మహిళా సాధికారత కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యను ఈ సందర్భంగా మంత్రి వివరించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఐదేళ్లలో లక్ష మంది మహిళాలను కోటీశ్వరులను తయారు చేయడానికి ప్రభుత్వ చేయూతనిస్తుందన్నారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నైపుణ్యాభివృద్ధి అందజేస్తున్నట్టు వెల్లడించారు. దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రం ఆధ్వర్యంలో మహిళా ఆంట్రప్రెన్యూర్‌ల కోసం తొలి ఇన్‌క్యూబేటర్ వీ హబ్ ను ఏర్పాటు చేశామన్నారు. టీఐడీఈఏ, మహిళల నేతృత్వంలోని వ్యాపారాలకు ప్రత్యేక ప్రోత్సాహాలు అందిస్తున్నట్టు తెలిపారు. పాడి, వస్త్రాలు, ఆహార ప్రాసెసింగ్ వంటి రంగాలకు మద్దతిస్తున్నట్టు చెప్పారు. ఐటీ, సౌరశక్తి, లాజిస్టిక్స్ వంటి రంగాలలో మహిళలను ప్రోత్సహించడం చేస్తున్నట్టు వివరించారు. దేశ వ్యాప్తంగా మహిళా ఆంట్రప్రెన్యూర్‌లకు సీఓడబ్ల్యూఈ మార్గదర్శకత్వం, ఇంకా మద్దతు అందిస్తుండడం అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మహిళల పాత్రను బలపరిచేందుకు, ఇంకా వారు రాష్ట్ర ఆర్థిక పురోగతికి నాయకత్వం వహించేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రి తెలిపారు.

# దమ్ముంటే నిధులు తీసుకురా

- అంతేకాని.. విమర్శలు వద్దు
- కిషన్ రెడ్డికి మహేశ్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్



**మహా, హైదరాబాద్:** 'దమ్ముంటే ప్రాజెక్టులకు నిధులు తీసుకురా.. చేతనైతే రాష్ట్ర ప్రభుత్వానికి సాయం చేయ్.. అంతేకాని విమర్శలు వద్దు' అని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యల పై ఘాటుగా స్పందించారు. తెలంగాణ రాష్ట్రానికి సీఎం ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని అన్నారు. ఎవరి పరిధిలో వారు సక్రమంగా పని చేస్తే గౌరవం ఇస్తామని అన్నారు. మత చిచ్చు పెట్టే బీజేపీ తెలంగాణలో ఎన్నటికీ అధికారంలోకి రాదని అవన్నీ పగటి కలలేనని కామెంట్ చేశారు. కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి , బండి సంజయ్ లను కేంద్ర నిధులు విషయంలో సాయం కోరితే తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలోని ఓ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాల్సిన కేంద్రం వివక్ష చూపుతుంటే రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న వీళ్లు మౌనంగా కూర్చున్నారని ఫైర్ అయ్యారు. హైదరాబాద్ విశ్వ నగరంగా అభివృద్ధి చెందే విషయంలో కిషన్ రెడ్డికి బాధ్యత లేదా అని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు లో తమ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, విదేశాలకు పారిపోయిన నిందితులను రాష్ట్రానికి రప్పించే బాధ్యత కేంద్రానికి లేదా అని అన్నారు. ఓ రాష్ట్రంపై వివక్ష చూపుతూ తమకు కావాల్సిన రాష్ట్రాలకు అధికంగా ప్రాజెక్టులు, నిధులు కేటాయించే బీజేపీ వారికే బ్లాక్ మెయిల్ రాజకీయాలు తెలుసని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

# మాజీ మంత్రి హరీష్ రావుపై కేసు నమోదు

- బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్
- ఏ2 గా హరీష్ రావును పేర్కొన్న పోలీసులు





**మహా :** బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుపై మరో కేసు నమోదు అయింది. బాచుపల్లి పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. హరీష్ రావు, ఆయన అనుచరులు బెదిరిస్తున్నారని కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఏ 1 గా వంశీ కృష్ణ, ఏ 2 గా హరీష్ రావు, ఏ3 సంతోష్ కుమార్, ఏ 4 గా పరుశురాములు పేర్లు చేర్చారు. బీఎస్ఎన్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసిన బాచుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరస్టై బెయిల్‌పై విడుదల అయిన సమయంలో వంశీకృష్ణ జైలు వద్ద మీడియాతో మాట్లాడారని, దర్యాప్తు చేస్తున్న పంజాగుట్ట పోలీసులను విమర్శించడంతోపాటు తనపై ప్రతీకారం తీర్చుకుంటామని వంశీకృష్ణ మాట్లాడినట్లు చక్రధర్ గౌడ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే వంశీకృష్ణ చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి అభ్యంతకరమైన మాటలు లేవని తనను అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపించారని న్యాయపోరాటం కొనసాగిస్తానని చెప్పడంవలనే తనపై అక్రమంగా కేసులు పెట్టారని వంశీ చెబుతున్నారు. కాగా ఈ కేసుకు సంబంధించి పోలీసుల దర్యాప్తు ఎలా ఉండబోతోందో చూడాలి. గత ప్రభుత్వానికి అడ్డు తగిలిన వ్యక్తులను ఒక్కొక్కరిగా చంపేసుకుంటూ వస్తున్నారని, వాళ్లకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని ఆ పార్టీ నేత చక్రధర్ గౌడ్ అన్నారు. తనకూ ప్రాణహాని ఉందని తన అంతుచూస్తామంటూ సోషల్ మీడియా వేదికగా బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజం కోసం కొట్లాడుతున్న గొంతుకలను కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. చావు ఏదో ఒకరోజు తప్పదు. కానీ సమాజం కోసం పోరాడి చావడానికి సిద్ధమేనన్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా వ్యక్తి స్వేచ్ఛను హరించారని కోర్టు మెట్లెక్కిన మొట్ట మొదటి వ్యక్తిని తానేనన్నారు. కేసు వెనక్కి తీసుకోమని కొన్ని శక్తులు తనను వెంటాడుతున్నాయన్నారు. ఈ క్రమంలో తనకు ఏమౌతుందోనని తన కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. కాగా మాజీ మంత్రి హరీష్‌రావు తన ఫోన్‌తో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితుల ఫోన్‌లను ట్యాప్ చేయించాడని సిద్దిపేట కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్ ఆరోపించారు. తన ఫోన్ ట్యాప్ అయిందంటూ గత ఏడాది జూన్ 19న చక్రధర్‌గౌడ్ డీజీపీకి ఫిర్యాదు చేశారు. కానీ పోలీసులు పట్టించుకోకపోవడంతో కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు చక్రధర్‌గౌడ్‌ను గతంలో విచారించిన పోలీసులు సరైన ఆధారాలు తీసుకు రావాలని సూచించారు. ఈ మేరకు చక్రధర్ గౌడ్ జూబ్లీహిల్స్ ఏసీపీని కలిసి ట్యాప్ అయినట్టు అనుమానిస్తున్న సెల్‌ఫోన్‌తో పాటు యాపిల్ కంపెనీ నుంచి ఫోన్ ట్యాప్ అయిందని వచ్చిన మెయిల్ కాగితాలు, ఇతర వివరాలను విచారణ అధికారులకు అందచేశారు. హరీశ్‌రావుకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాననే కక్షతో తనపై అనేక కేసులు పెట్టి జైలుకు పంపించారని చక్రధర్‌గౌడ్ ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రంగనాయకసాగర్ కుంభకోణాన్ని వెలుగులోకి తీసుకువచ్చింది తానేనని ఆయన వెల్లడించారు.

# మేం 'పింక్ బుక్' రాస్తున్నాం.. ఎవరినీ వదలం..


- ఎమ్మెల్సీ కవిత స్ట్రాంగ్ వార్నింగ్



**మహా, హైదరాబాద్:** 'బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రత్యర్థి పార్టీల నేతలకు, అధికారులకు వార్నింగ్ ఇచ్చారు. మేం పింక్ బుక్ రాస్తున్నాం. కార్యకర్తలపై దాడులు చేసిన వారు ఎంతటి వారైనా వదిలి పెట్టబోం' అని హెచ్చరించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో శుక్రవారం బీసీల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ కవిత, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. 'బీసీలకు విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో 46 శాతం రిజర్వేషన్లకు వేర్వేరుగా 3 బిల్లులు పెట్టాలి. మూడింటికి ఒకే బిల్లు పెడితే కోర్టుల్లో న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తుతాయి. కాంగ్రెస్ చేపట్టిన కుల గణన సర్వే తప్పుడు తడకగా ఉంది. 2014 కేసీఆర్ జరిపిన సర్వేలో బీసీలు 52 శాతం ఉన్నట్లు తేలింది. నేటి కాంగ్రెస్ సర్వే 46 శాతం బీసీలు ఉన్నట్లు చెబుతోంది. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా బీసీ హక్కులకు రాజ్యాంగ రక్షణ రాకపోవడం బాధాకరం. బీసీలకు రాజ్యాంగ రక్షణ కల్పించి ఉంటే అభివృద్ధిలో భారత్ అమెరికాను మించిపోయేది'అని వ్యాఖ్యానించారు. మరోవైపు, నాగర్ కర్నూల్ సొంత జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావుపై ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. 'సింగోటం ఆలయ అభివృద్ధి కోసం మాజీ సీఎం కేసీఆర్ రూ.15 కోట్లు కేటాయించారు. దేవుడికిచ్చిన డబ్బులను జూపల్లి కృష్ణారావు క్యాన్సిల్ చేయించారు. ఆలయ అభివృద్ధికి కేటాయించిన రూ.15 కోట్లను క్యాన్సిల్ చేయడం దారుణం. జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్ నాయకుల మీద కక్ష్యగట్టి కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పలు హత్య కేసుల్లోని హంతకులకు కొమ్ము కాస్తున్నారు. జూపల్లి నియోజకవర్గానికి రావాలి. టూరిజం మంత్రిలా కాకుండా టూరిస్ట్‌లా వ్యవహరిస్తున్నారు. నియోజకవర్గానికి రావడం లేదు. మేం పింక్ బుక్ మెయింటైన్ చేస్తాం. కార్యకర్తలపై దాడులు చేసిన వారు నాయకులైనా, అధికారులైనా ఉపేక్షించేది లేదని' స్పష్టం చేశారు.

# ప్రతి నియోజకవర్గంలో మినీ ఇండస్ట్రియల్ పార్క్

## : మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, మహా :** రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తామని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఫిక్కిలో నిర్వహించిన తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రైజెస్ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇండస్ట్రియల్ పార్కుల్లో ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు 10 శాతం ప్రత్యేకంగా కేటాయిస్తామన్నారు. "ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. చేవెళ్ల డిక్లరేషన్‌లో దళితులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుంది. దళితుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమే. ఓవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూనే.. మరోవైపు సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించాం. పారిశ్రామికవేత్తలకు రాయితీగా అందాల్సిన బకాయిలు రూ.4500 కోట్లకు పైనే ఉన్నాయి. వీటిలో రూ.2,200 కోట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకే రావాల్సి ఉంది. మేం అధికారంలోకి రాగానే ఈ బకాయిల చెల్లింపుపై దృష్టి సారించాం. వచ్చే నెలలో రూ.300 కోట్లు చెల్లిస్తాం. ఎక్కువ మంది కార్మికులకు ఉపాధి అందించే ఎంఎస్ఎంఈ ప్రత్యేక పాలసీ తీసుకొచ్చాం.

**స్కిల్ సెంటర్ల ఏర్పాటు**

స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులను అందిస్తాం. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. రుణాలు పొందటంలో ఔత్సాహిక ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. తమిళనాడు, కర్ణాటకలో పారిశ్రామిక విధానాలపై అధ్యయనం చేయడానికి కమిటీని ఏర్పాటు చేస్తాం. ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు, పారిశ్రామికవేత్తలు, అధికారులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమిస్తాం. ప్రత్యేక బృందం ఇచ్చే నివేదిక ఆధారంగా దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకుంటాం" అని శ్రీధర్‌బాబు తెలిపారు.

# ఫేక్ న్యూస్ ప్రచారం చేయొద్దు



**మహా :** క్రిప్టో కరెన్సీ ఫ్రాడ్ లో టాలీవుడ్ హీరోయిన్లు తమన్నా, కాజల్ కు పుదుచ్చేరి పోలీసులు సమన్లు జారీ చేశారంటూ ప్రచారం జరుగుతుండగా, ఈ వార్తల్లో వాస్తవం లేదంటూ ఖండించారు మిల్కీ బ్యూటీ తమన్నా. ఫేక్ న్యూస్ స్ప్రెడ్ చేసినవారిపై చర్యలు తీసుకుంటానని తెలిపింది తమన్నా. క్రిప్టోకరెన్సీ ఫ్రాడ్ లో తన ప్రమేయం ఉందని వస్తున్న రూమర్స్ తన దృష్టికి వచ్చాయని.. ఇలాంటి ఫేక్ న్యూస్ ని రూమర్స్ ని స్ప్రెడ్ చేయొద్దని మీడియా మిత్రులను కోరుతున్నానని తమన్నా అన్నారు .


ROBOTICS TECHNOLOGIES
WWW.ROBOTICSTECHNO.COM
WWW.ROBOTICSTECHNO.COM
URGENT JOB OPENINGS FOR
HUMAN RESOURCES (HR) SPECIALISTS
FREE FULLY AIR-CONDITIONED (AC) WOMEN'S HOSTEL
SALARY : RS. 14,000/- PER MONTH
VERY LIMITED HOSTEL VACANCIES
QUALIFICATION : BACHELORS
EXPERIENCE : FRESHERS
FREE HOSTEL ACCOMMODATION NEARBY OFFICE
FREE FULLY AIR-CONDITIONED (AC) WOMEN'S HOSTEL
SALARY HIKE: AFTER COMPLETING 6 MONTHS
HR SPECIAL INCENTIVES & BONUSES
FREE WI-FI, TV & QUALITY FOOD IN THE HOSTEL
WORKING DAYS: MONDAY TO FRIDAY (US TIMINGS) ONSITE
WEEK-OFFS: SATURDAY & SUNDAY
JOB LOCATION: BANJARA HILLS, HYDERABAD
EXCELLENT ENGLISH COMMUNICATION REQUIRED
INDIA BRANCH
43/A/1, RD NO. 12, UNION BANK ATM LANE MLA COLONY, BANJARA HILLS HYDERABAD-34
TEXAS BRANCH
423 W WHEATLAND RD, SUITE 103A, DUNCANVILLE TEXAS 75116-4605, UNITED STATES
VERMONT BRANCH
69 ALLEN ST RUTLAND VERMONT 05701, UNITED STATES
OKLAHOMA BRANCH
322 N 3RD AVE, DURANT, OKLAHOMA 74701, UNITED STATES
NEBRASKA BRANCH
639 S LOCUST ST, GRAND ISLAND NEBRASKA 68801, UNITED STATES
INTERVIEWS TIMINGS
11 AM TO 1 PM
HR RECRUITER PHONE
95159 79925
OFFICE PHONE:
99085 31646,
80196 01108
INTERVIEWS ADDRESS
43/A/1, RD NO. 12 UNION BANK ATM LANE, MLA COLONY BANJARA HILLS, HYDERABAD - 34

## వరంగల్ కు

# ఎయిర్ పోర్ట్

### ఫలించిన రాష్ట్ర సర్కారు ప్రయత్నం

చొరవచూపిన కేంద్రమంత్రి రామ్మోహన్

త్వరితగతిన పనులు చేపట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీకి మంత్రి ఆదేశం

హర్షం వ్యక్తం చేసిన మంత్రులు కోమటిరెడ్డి, కొండా సురేఖ




**హైదరాబాద్, మహా :** వరంగల్ జిల్లా మామునూరులో కొత్త విమానాశ్రయం నిర్మాణానికి కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్ట్ అభివృద్ధిపై గత కొంతకాలంగా కొనసాగుతున్న కసరత్తులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మామునూరును విమానాశ్రయంగా అభివృద్ధి చేయాలని గతంలోనే ప్రతిపాదనలు పంపి ప్రయత్నాలు చేస్తుండగా, తాజాగా కేంద్రం దీనికి అంగీకారం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మామూనూరు ఎయిర్ పోర్ట్ ఆపరేషన్స్ కు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కి.మీ పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదని గతంలో జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. జీఎంఆర్ ప్రత్యేకంగా చర్చలు జరిపారు. దీంతో మామునూరుకు జీఎంఆర్ అంగీకారం తెలిపింది. జీఎంఆర్ అంగీకారం తెలపడంతో విమానాశ్రయం పనులు చేపట్టేందుకు పౌరవిమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీని రామ్మోహన్ నాయుడు ఆదేశించారు.

**వరంగల్ ప్రగతి పరుగు..** ఎయిర్ పోర్ట్ విస్తరణకు అవసరమైన 256 ఎకరాల భూ సేకరణకు రూ.205 కోట్లు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే జీవో విడుదల చేసింది. ఎయిర్పోర్టు నిర్మాణానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్ ను సిద్ధం చేయాలని ఎయిర్పోర్టు అథారిటీకి రోడ్లు, భవనాల శాఖ లేఖ రాసింది. . ఇప్పటికే ఎయిర్ పోర్ట్ పరిధిలో 696 ఎకరాల భూమి ఉంది. ఆ భూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమిలో కొంత రన్వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్స్ట్రుమెంట్ ఇన్స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ వెల్లడించింది. నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి. భారత్, చైనా యుద్ధ సమయంలో కీలక సేవలందించాయి. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ 'రెక్కలు' రానున్నాయి. ఈ నిర్ణయంతో వరంగల్ ప్రాంతానికి ప్రయాణ సౌకర్యాలు మరింత పెరగనున్నాయి. విమాన ప్రయాణాల విస్తరణ, వ్యాపారం, పర్యాటకం అభివృద్ధికి మామునూరు ఎయిర్‌పోర్ట్ కీలకంగా మారనుంది. ఈ విమానాశ్రయం నిర్మాణం పూర్తయితే తెలంగాణలో మరొక ప్రధాన ఎయిర్‌పోర్ట్ ఏర్పడి, ప్రజలకు మెరుగైన ప్రయాణ సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి.

**ఇక ఎయిర్‌పోర్టు పనులు వేగవంతం మంత్రులు కోమటిరెడ్డి, కొండా సురేఖ హర్షం..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవతో వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు కల సాకారమైందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో ఎయిర్‌పోర్టు పనులు వేగవంతమవుతాని ఆయన అన్నారు. ఎయిర్‌పోర్టుకు కేంద్రం అనుమతి తెలపడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కేంద్ర పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజలే దేవుళ్ళు.. వారి కోసం పనిచేయండి

- పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- ఆర్భాటాల ద్వారా ప్రజలకు దూరం కావద్దు
- నా బ్యాగులు మోయవద్దు.. స్టేషన్ కు రావొద్దు
- పని చేసిన వారికి గుర్తింపు దక్కాల్సిందే
- తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటే
- టీపీసీసీ కార్యవర్గంలో ఇంచార్జీ మీనాక్షి నటరాజన్



**మహా :** పోరాటాలకు పెట్టింది పేరు కాంగ్రెస్ కార్యకర్తలని, పార్టీ కార్యకర్తల్లో ఎంతో పోరాట శక్తి ఉందని, గతంలో అనేక రకాలుగా పోరాటాలు చేశామని, అందుకే తెలంగాణలో అధికారంలోకి వచ్చామని ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్ మీనాక్షి నటరాజన్ అన్నారు. గాంధీ భవన్‌లో జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడిన మీనాక్షీ నటరాజన్ మనం ప్రభుత్వంలో ఉన్నామని, పేదవాడి కోసం పని చేయాలన్నారు. అలా పని చేయడం ద్వారా పేదల ముఖంలో నవ్వులు చూస్తామన్నారు. పేదల ముఖంలో నవ్వులు చూసినపుడే మనం పని చేసినట్లు అవుతోందన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ రాజ్యాంగ రక్షణ కోసం భారత్ జోడో యాత్ర నిర్వహించారన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీ రెండూూ ఒకటేనని, ఒక్కటైన రెండు పార్టీలతో మనం పోరాటం చేయవలసి ఉందన్నారు. దేశం కోసం పోరాటం చేసిన కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రాన్ని తెచ్చిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ ఎలాంటి పోరాటం చేయడానికైనా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు. ఇవన్నీ ప్రజలకు సక్రమంగా అందించాలని, ఆ బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. గడచిన పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎంతో కష్టపడి పని చేసారన్నారు. వారికి న్యాయం జరగాలని ఆమె ఆకాంక్షించారు. అలాగే పదవులు పొందిన వారు ప్రజల కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. మనం చేసిన పనులను ప్రజలకు సైతం వివరించాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ కుల గణన చేపట్టామని, ఇది చాలా గొప్ప విషయమన్నారు. ప్రతి గ్రామ గ్రామానికి వెళ్లి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలని ఈ సందర్భంగా పార్టీ నేతలకు ఆమె దిశానిర్దేశం చేశారు. గ్రామ గ్రామన పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ విషయంలో పీసీసీ పకడ్బందీగా అమలు చేసేలా ఓ కాలెండర్‌ను సిద్ధం చేయాల్సి ఉందన్నారు. హంగూ ఆర్భాటాలక ప్రాధాన్యం ఇవ్వకుండా సాదాసీదాగా ఉండాలని, అప్పుడే ప్రజల్లో మనకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. తాను ఎప్పుడూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, ఫోన్ చేస్తే కార్యకర్తలతో సైతం తాను మాట్లాడతానని ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. ఫ్లెక్సీ, ఫోటోలు పెడితే ఎన్నికల్లో నాయకులు గెలవరని, ప్రజల్లో ఉంటేనే గెలుస్తారని తెలిపారు. మనం ఎలాంటి ప్రచారాలు లేకున్నా గతంలో స్వాతంత్ర్య పోరాటంలో గెలిచామని గుర్తు చేశారు. నేను కూడా మీలాగ ఒక కాంగ్రెస్ కార్యకర్తనని అంటూ తన కోసం రైల్వే స్టేషన్లకు రావద్దంటూ పార్టీ నేతలకు ఈ సందర్భంగా సూచించారు. తన బ్యాగులు సైతం ఎవరూ మోయవద్దన్నారు. అతనకు బలం లేకపోతే... మీ సహాయం అడుగుతానని ఈ సందర్భంగా పార్టీ నేతలకు తెలిపారు. మీ ఆత్మగౌరవాన్ని ఎక్కడ తక్కువ చేసుకోవద్దని.. మీ పని మీరు చేసుకోండంటూ కాంగ్రెస్ పార్టీ నేతలకు ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ సూచించారు.

## రెండు జతల బట్టలు

- ఇడ్లీ బ్రేక్ ఫాస్ట్
- కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ సాదాసీదా లైఫ్ స్టైల్
- ఎస్ఎస్ యూఐ మాజీ అధ్యక్షురాలు, మాజీ ఎంపీ

**మహా :** బ్రహ్మచారిణి. అత్యవసర మీటింగులకు, రాహుల్ ఇతర రాష్ట్రాల్లో ఉన్నప్పుడు అత్యవసర పిలుపు వస్తే మినహా ఆమె ఫ్లైట్ జర్నీ చేయరని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇడ్లీయే ఆమె బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ అని తెలుస్తోంది. కేవలం రెండు జతల బట్టలే వాడుతారని అంటున్నారు. స్వాగతాలు, సన్మానాలు, బొకేలకు చాలా దూరంగా ఉంటారు. శనివారం మౌన వ్రతం పాటిస్తారు. గాంధేయ సిద్ధాంతంలో భాగం. ఆ రోజు ఎవరితో మాట్లాడరని, కేవలం సంజ్ఞలతోనే నడిపిస్తారని అంటున్నారు. కాన్వాయ్ ప్రయాణానికి దూరం సాధారణంగా ఆమె ఆటోలో వెళ్లేందుకు ప్రయార్టీ ఇస్తారు. ఎక్కడైనా రాత్రి బస చేయాల్సి వస్తే సొంత ఖర్చులతో మాజీ ఎంపీ హోదాలో ప్రభుత్వ అతిథి గృహంలో ఉంటారు. ఈ నేపథ్యంలో ఇవ్వాళ రాత్రి కూడా దిల్ కుశా గెస్ట్ హౌస్ లో ఆమె బస చేయనున్నారు. ఇందుకోసం ఆమె నేరుగా ఆన్ లైన్ లోనే రూ. 50 చెల్లించి ఓ గదిని బుక్ చేసుకున్నారు. గ్రూప్ మీటింగులు తప్ప పర్సనల్ మీటింగ్స్ కు దూరం. సమయ పాలన కచ్చితంగా పాటిస్తారు. శుక్రవారం గాంధీ భవన్ లో జరిగిన పీసీసీ కార్యవర్గ సమావేశానికి నిర్ణీత సమయం మధ్యాహ్నం గం. 2 కు చేరుకున్నారు. సాధారణంగా చెప్పిన సమయం తర్వాత గంట, రెండు గంటలకు ఇలాంటి శమావేశాలు మొదలవడం సర్వసాధారణం కానీ శుక్రవారం



అందుకు భిన్నంగా ముఖ్యఅతిథి హాజరవడంతోనే ఉన్న వారితోనే కార్యక్రమం మొదలైంది.

# పెట్టుబడులకు స్వర్గధామం తెలంగాణ

## దావోస్ లో రికార్డు స్థాయిలో పెట్టుబడులు ఆకర్షించాం

- కొత్త క్లీన్ అండ్ గ్రీన్ పవర్
- ఎంఎస్ఎంఈ పాలసీలకు అద్భుతమైన స్పందన
- దేశంలో అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి
- వ్యాపార అనుకూల విధానాలు తెలంగాణలో ఉన్నాయి
- ఢిల్లీలో సీఐఐ ఏర్పాటు చేసిన విందులో డిప్యూటీ సీఎం భట్టి




**మహా :** పెట్టుబడులకు యువ రాష్ట్రమైన తెలంగాణ స్వర్గధామం లాంటిదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.యూరోపియన్ యూనియన్ అధ్యక్షుడు ఉర్సుల ఓన్ ఢిల్లీ పర్యటన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఢిల్లీలో కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విందు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రతినిధిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు హాజరై భారతదేశ వాణిజ్య అభివృద్ధిలో తెలంగాణ పాత్రను, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను అతిథులకు వివరించారు. సమావేశములో యూరోపియన్ యూనియన్ కమిషన్ సభ్యులు, యూరప్ దేశాల రాయబారులు, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దేశంలోని 28 రాష్ట్రాల్లో వ్యాపార అనుకూల విధానాలు రూపొందించడం, క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో విశేష ప్రతిభ కనబరుస్తూ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందంజలో ఉందని విందు సమావేశానికి హాజరైన యూరోపియన్ యూనియన్ ప్రతినిధి బృందానికి వివరించారు. పాలకులు మారడం సాధారణం, కానీ కొన్నిసార్లు కేవలం మార్పు కోసమే పాత విధానాలు రద్దు చేస్తారు. అయితే తెలంగాణలో పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నంగా ఉందని తెలిపారు. గత రెండు, మూడు దశాబ్దాలుగా ఒక ప్రభుత్వం తర్వాత మరో ప్రభుత్వం వచ్చినప్పటికీ రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడే విధానాలు కొనసాగించబడుతున్నాయి అన్నారు. గత సంవత్సరం క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ గత సర్కారు అమలు చేసిన మంచి విధానాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా కొన్ని కీలకమైన పాలసీల్లో లోటును గుర్తించి అభివృద్ధికి అనుకూలమైన కొత్త విధానాలను అమలు చేస్తున్నామన్నారు. ఇందుకు ఉదాహరణగా చూస్తే.. గ్రీన్ ఎనర్జీ పై ఒక క్లీన్ అండ్ గ్రీన్ పాలసీని ప్రారంభించాం, గత ప్రభుత్వం ఇలాంటి విధానాన్ని రూపొందించలేదు, అయితే ప్రపంచం మొత్తం గ్రీన్ పవర్ వైపు అడుగులు వేస్తూ ఉండడంతో మేము సమగ్ర గ్రీన్ ఎనర్జీ పాలసీని రూపొందించాం, ఈ విధానానికి పరిశ్రమలు, డేటా సెంటర్లు, వినియోగదారుల నుంచి విశేష ప్రశంసలు అందాయన్నారు. తెలంగాణలో "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, పరిశ్రమలకు అవసరమైన నీరు, విద్యుత్తు, పారిశుధ్య వ్యవస్థ, రవాణా వంటి నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దావోస్ లోని ప్రపంచ ఆర్థిక వేదిక సమీట్లో పాల్గొనడం ప్రారంభించాం, గత రెండు ఎడిషన్లలో తెలంగాణ రికార్డు స్థాయిలో పెట్టుబడులను ఆకర్షించిందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం రూపొందిస్తున్న పాలసీలకు పెట్టుబడిదారుల నుంచి విశేష మద్దతు, విశ్వాసానికి దావత్ లో కుదిరిన వ్యాపార ఒప్పందాలు నిదర్శనమన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలంటే వారికి అంతర్జాతీయ ప్రమాణాల స్థాయిలో ప్రతిభావంతులైన మానవ వనరులు అందుబాటులో ఉండాలన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా తీసుకుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే భారత దేశంలోనే మొదటిసారి యువతకు ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ అందించేందుకు "యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ"ని స్థాపించామన్నారు. యూనివర్సిటీలో ప్రతి కోర్సును పరిశ్రమల భాగస్వామ్యంతో రూపొందించాం, వాళ్లే పాఠాలు బోధిస్తారు, ఇది మా స్కిల్ యూనివర్సిటీ ప్రత్యేకత అని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ఐటిఐలను ఆధునికీకరించామని, విద్యార్థులు అత్యాధునిక యంత్రాలతో శిక్షణ పొందేలా కొత్త సిలబస్ అమలు చేస్తున్నట్టు తెలిపారు. ప్రాథమిక విద్యారంగాన్ని కూడా సంస్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ చర్యల ఫలితంగా పిల్లలు చిన్న వయసులోనే స్కిల్స్ అభివృద్ధి చేసుకొని భవిష్యత్తులో దేశ అభివృద్ధికి తోడ్పడే స్థాయికి ఎదగ గలుగుతారు అని వివరించారు. భారత్ ఒక విభిన్న దేశం, ఈ దేశంలోని ప్రతి రాష్ట్రం పాలసీలు, పాలన, ప్రాధాన్యతలు విషయంలో ప్రత్యేకత తో కూడుకొని ఉంటాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ దేశంలోని ప్రతి రాష్ట్రం ప్రత్యేకమైన పాలసీలు, పాలన, ప్రాధాన్యతలు ఉంటాయని దేశ సమాఖ్య నిర్మాణం ఇందుకు అనుకూలంగా ఉందని తెలిపారు. యూరోపియన్ యూనియన్ సభ్య దేశాలు మీ వ్యాపార, వాణిజ్య ప్రయోజనాలను అభివృద్ధి చేసుకునేందుకు భారతదేశంలోని రాష్ట్రాలతో నేరుగా పని చేసుకునే సౌలభ్యం ఉందని వివరించారు.

## పుప్పాల గూడ అగ్ని ప్రమాదం

పొగతో ఊపిరాడక ముగ్గురు మృతి

మరో ఐదుగురికి తీవ్ర గాయాలు



**మహా :** పుప్పాల గూడలో శుక్రవారం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాద ఘటనలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. పుప్పల్‌గూడలోని పాషా కాలనీలో కిరాణా దుకాణంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లోని కిరాణా షాపులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి తీవ్ర రూపం దాల్చాయి. అగ్ని ప్రమాదంతో నిలువ ఉంచిన మూడు గ్యాస్ సిలిండర్లు పేలిపోయాయి. దీంతో ఆ ప్రాంతవాసులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. భారీ మంటల కారణంగా పరిసర ప్రాంతాలన్నీ పొగతో నిండిపోయాయి. మంటల వల్ల ఏర్పడిన భారీ పొగ కారణంగా ఊపిరాడక ముగ్గురు మృతి చెందారు. మృతి చెందిన వారిని సిజిరా ఖాటూన్ (7) జమీలా ఖాతూన్ (70), సహానా ఖాతూన్ (40)గా గుర్తించారు. మరో ఐదుగురిని ఫైర్ సిబ్బంది కాపాడారు. ఆ ఐదుగురిలో ఇద్దరికి ఫ్రాక్చర్ అయింది. దీంతో వారిని వెంటనే ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు విచారణ ప్రారంభించారు. మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడటం, సిలెండర్ పేలుళ్ళతో ఆ ప్రాంతంలోని ప్రజలు ఒక్కసారిగా భీతిల్లిపోయారు. కొంత మంది ఘటనా స్థలం నుంచి తరలి వెళ్లారు. చివరకు అగ్నిమాపక సిబ్బంది పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చిన అనంతరం స్థానికులు కొంత ఊపిరి పీల్చుకున్నారు.

# భార్య టార్చర్ భరించలేక ఆత్మహత్య చేసుకున్న టీసీఎస్ మేనేజర్

- ముంబయిలో టీసీఎస్ రిక్రూటింగ్ మేనేజర్ గా పనిచేస్తున్న మానవ్ శర్మ
- పెళ్లయిన ఏడాదికే బలవన్మరణం
- భార్య ప్రతి రోజూ మానసిక క్షోభకు గురిచేస్తోందంటూ సెల్ఫీ వీడియో
- మగాళ్ల బాధలను కూడా పట్టించుకోవాలంటూ విజ్ఞప్తి
- తల్లిదండ్రులకు క్షమాపణలు చెప్పి ఉరేసుకున్న యువకుడు



**మహా :** ముంబయిలో ప్రముఖ ఐటీ సంస్థ టీసీఎస్ లో రిక్రూటింగ్ మేనేజర్ గా పనిచేస్తున్న మానవ్ శర్మ అనే యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. సెల్ఫీ వీడియో తీసుకుని తన ఆత్మహత్యకు దారితీసిన కారణాలు వివరించాడు. భార్య వేధింపులు భరించలేకే ఆత్మహత్య చేసుకుంటున్నానని కన్నీటిపర్యంతమయ్యాడు. మానవ్ శర్మ స్వస్థలం ఉత్తరప్రదేశ్ లోని ఆగ్రా. అతడికి ఏడాది క్రితం పెళ్లయింది. కాగా, మానవ్ శర్మ తన సెల్ఫీ వీడియోలో ఏమన్నాడంటే భార్య ప్రతి రోజూ మానసిక క్షోభకు గురిచేయడాన్ని తట్టుకోలేకపోతున్నానని చెప్పాడు. ప్రపంచంలోని మగాళ్ల బాధలు కూడా పట్టించుకోవాలని, ఆడవాళ్ల చేతిలో చిత్రహింసలకు గురయ్యే తనలాంటి వాళ్ల కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నాడు. మగాళ్ల తరపున ఎవరో ఒకరు గళం విప్పాలని పిలుపునిచ్చాడు. తల్లిదండ్రులకు క్షమాపణలు చెప్పిన మానవ్ శర్మ సీలింగ్ ఫ్యాన్ కు ఉరేసుకుని బలవన్మరణం చెందాడు. కాగా, మానవ్ శర్మ ఫిబ్రవరి 24న ఆత్మహత్య చేసుకోగా, ఈ విషయం నేడు వెలుగులోకి వచ్చింది. ఈ ఆత్మహత్యకు సంబంధించిన సెల్ఫీ వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.

# చేరికలు సహజం.. అవేమీ పట్టించుకోవద్దు

- విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి సీతక్క

**మహా :** అధికారంలో ఉన్న పార్టీలోకి నేతలు వస్తుంటారు.. పోతుంటారు.. కార్యకర్తలు అవేమీ పట్టించుకోవద్దని మంత్రి సీతక్క అన్నారు. గాంధీ భవన్‌లో పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడిన మంత్రి కులగణన చేపట్టి చరిత్ర సృష్టించామన్నారు. దేశానికి రోల్ మోడల్‌గా నిలిచామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పాలనలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలని, అలా అందేలా కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలని కోరారు. ఇదే తరుణంలో ఎన్నికల వేళ పార్టీలోకి కొందరు వస్తుంటారు, పోతుంటారు.. అలాంటి వారి గురించి కార్యకర్తలు పట్టించుకోవద్దని, పార్టీ కోసం పనిచేసిన వారికే గుర్తింపు, పదవులు ఉంటాయని అన్నారు.

### హోరాహోరీగా రెండు తెలుగు రాష్ట్రాల..
# మహిళ కబడ్డీ పోటీలు



**హుజూర్ నగర్ ,ఫిబ్రవరి 28,మహా:** హుజూర్ నగర్ నియోజక వర్గం మేళ్లచెరువు మహాశివరాత్రి పండుగ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల మహిళ ఇన్విటేషన్ కబడ్డీ టోర్నమెంట్ పోటీలను కృషి ఫౌండేషన్ అధినేత పోశం నర్సిరెడ్డి, మాజీ ఎంపీపీ కొట్టే పద్మ సైదేశ్వర రావు ఇట్టి పోటీలను శుక్రవారం ప్రారంభించారు. ఇట్టి పోటీల బహుమతుల వివరాలు ప్రధమ బహుమతి 1 లక్ష రూపాయలు ద్వితీయ బహుమతి 70 వేల రూపాయలు తృతీయ బహుమతి 30 వేల రూపాయలు చతుర్ద బహుమతి 20వేల రూపాయలు. ఇట్టి పోటీలకు విజయనగరం, శ్రీకాకుళం, కృష్ణ ,హైదరాబాద్, నల్లగొండ, కరీంనగర్, చిత్తూరు, రంగారెడ్డి జిల్లాల నుండి టీమ్స్ వచ్చాయని తెలిపారు. పోటీలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానోత్సవం 02 03 25 ఆదివారం చేయనున్నారని ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు తెలియజేశారు.అదేవిధంగా బండలాగు బల ప్రదర్శన పోటీలు కొనసాగుతున్నాయి.రెండు పోటీలు అట్ట హాసంగా కొనసాగుతున్నాయి.ప్రజలు కుటుంబ సమేతంగా వచ్చి వీక్షిస్తున్నారు.

# సంత్ సేవాలాల్ సేవా మార్గంలో కొనసాగాలి

- పురాతన సంస్కృతీ, సాంప్రదాయాలను కాపాడుకోవాలి
- రాష్ట్ర మంత్రి సీతక్క
- సేవాలాల్ జయంతి వేడుకలకు వేరువేరుగా హాజరైన మంత్రి, కలెక్టర్



**ములుగు, మహా :** సద్గురు సంత్ సేవాలాల్ సేవామార్గంతో బంజారాలు ముందుకు సాగాలని, పురాతన సంస్కృతీ, సాంప్రదాయాలను కాపాడుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖా మంత్రి దనసరి అనసూయ (సీతక్క) పిలుపునిచ్చారు. శుక్రవారం ములుగులో నిర్వహించిన సేవాలాల్ 286జయంతి వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో సంత్ సేవాలాల్ గుడి నిర్మాణానికి స్థలం కేటాయించి నిధులు మంజూరు చేపించడంతోపాటు త్వరలోనే పనులు ప్రారంభించడం జరిగిందని, కమ్యూనిట్ హాల్ అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని మంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం వరాలు కురిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సేవాలాల్ జయంతి వేడుకలకు రూ.2కోట్లు కేటాయించడం సంతోషకరమన్నారు. సేవాలాల్ ఎంచుకున్న భక్తి, విశ్వాసం, నమ్మకంతో వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో పనిచేయాలని కోరారు. మూలాలను మరవద్దని, ఎంత ఎత్తుకు ఎదిగినా జాతి మూలాలు వేష భాషలను మర్చిపోవద్దన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సేవాలాల్ కు మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ 18వ శతాబ్ధంలోనే ఎన్నో అవరోధాలను అధిగమించి సంఘ సంస్కర్తగా పనిచేసిన సేవాలాల్ ఆదర్శనీయుడన్నారు. చదువుతోనే ఏ జాతి అయినా బాగుపడుతుందన్నారు. జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, బాల బ్రహ్మచారి కిషన్, కులపెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



**హుజూర్ నగర్, ఫిబ్రవరి 28,మహా:** హుజూర్నగర్ నియోజకవర్గంలో రాష్ట్రప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు అంబరాన్ని అంటాయి .ఇట్టి కార్యక్రమానికి సభా అధ్యక్షత బానోతు తులసి రామ్ నాయక్ వహించారు. సాంప్రదాయ గురువులచే బోగ్ బండారు కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. జయంతి ఉత్సవానికి ముఖ్యఅతిదులుగా సీఐ చరమందా రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య మంజు నాయక్ లు పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ ముందుగా రామ్ రామ్ జై సేవాలాల్ అంటూ వారిని ఉత్తేజపరుస్తూ గిరిజన జాతి బిడ్డలు మేము దేనికి తీసుకోము మేము ఎక్కడ తక్కువ కాదు అన్న రీతులు హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఇంత భారీ ఎత్తున జయంతిని జరుపుకోవడం సంతోషించదగ్గ విషయం అని మనం ఎక్కడ పుట్టామ, ఎట్లా పుట్టామనేది కాదని ఎలా బ్రతుకుతున్నామా అనేది ముఖ్యమని ఈ నియోజకవర్గంలో ఉన్న గిరిజన పుత్రులు చాలా ముందున్న జాతి బిడ్డలు అని మహబూబ్నగర్ ప్రాంత గిరిజనులకు ఇక్కడే వారికి చాలా వ్యత్యాసం ఉన్నదని ఇక సేవాలాల్ జాతి గురించి మాట్లాడాలంటే ఎక్కడ తగ్గేది లేదని దైవ కార్య గురించి తీసుకున్నట్లయితే మోతీ రామ్ బాబా కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి తో సమానంగా ఆయనతో పాచికలాడి ఆయనకు సీఈఓ గా అప్పట్లోనే పనిచేశారని గిరి పుత్రుడు అయి ఉండి వెంకటేశ్వర స్వామి కి సమానంగా గిరిజన జాతిని ముందుకు తీసుకెళ్లారని ఇక సేవాలాల్ గురించి చెప్పాలంటే బ్రిటిష్ వారు మన దేశం మీద దాడి చేసి గిరిజన జాతిని తక్కువ చేసే క్రమంలో సేవాలాల్ ఒక ఆశ్రమం ఏర్పాటు చేసి జాతికి పునర్జీవం వచ్చేలా చేశారని అందుకోసమే వారికి మనమందరం రుణపడి ఉన్నామని గిరిజనులు అంటే సారా కాచుకొని బ్రతికేవారు అనే పేరు రాకుండా మంచిగా చదివి ఎటుకో ఉద్యోగం సంపాదించే విధంగా యువత అడుగులు ముందుకు వేయాలని ముఖ్యంగా గ్రామాల్లో మద్యపానాన్ని నిషేధించాలని అన్నారు. మంజు నాయక్ జాతిని ఉద్దేశించి మాట్లాడుతూ సేవాలాల్ వారసత్వం పుంజుకొని భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ మాజీ జెడ్పిటిసి మోతిలాల్ నాయక్ జిల్లా గిరిజన నాయకులు ధరావత్ నవీన్ నాయక్ తహసిల్దార్ మగా, లకావత్ సైదులు నాయక్, మాలోతు భీముడు నాయక్, మాజీ ఎంపీపీ పార్వతి కొండా నాయక్, మాజీ సర్పంచ్ బానోతు వీటీ నాయక్, తేజావత్ రాజా నాయక్, తేజవత్ సైదులు, తేజావత్ రవి నాయక్, మాజీ ఎంపిటిసిలు బాల నాయక్ భరత్ నాయక్ నీమ నాయక్ శౌరినాయక్ మాజీ సర్పంచ్ హుస్సేన్ నాయక్ లక్ష్మీబాయి తన్నీరు మల్లికార్జున కోతి సంపత్ రెడ్డి, సక్రు నాయక్ సిపిఎం పాండు రవి నాయక్ అంబేద్కర్ చరణ్ నాగరాజు భాస్కర్ నాయక్ నాగేశ్వరావు శీను నాయక్ యాంకు ప్రేమ్ మాజీ సర్పంచ్లు రవి నాయక్ రామారావు నాయక్ గోవిందు నాయక్ పిఎసిఎస్ వైస్ ప్రెసిడెంట్ బాబు నాయక్ మధునాయక్ లిఫ్ట్ చైర్మన్ నాగు నాయక్ సిరి హాస్పిటల్ మేనేజ్మెంట్ నాగు నాయక్ మాజీ ఎంపీటీసీ బక్షా నాయక్ మోహన్ భూక్య రవీందర్ నాగు నాయక్ చింటూ హుజూర్నగర్ నియోజకవర్గ గిరిజన నాయకులు తదితరులు అదేవిధంగా హుజూర్నగర్ ఆర్ డి ఓ గారు వంగర శ్రీనివాసులు డిఎస్పి శ్రీధర్ రెడ్డి సీఐ చరమంద రాజు ఏడు మండలాల ఎమ్మార్వోలు ఎంపీడీవోలు ఎలక్ట్రిసిటీ ఏ డి సక్రు నాయక్ అగ్రికల్చర్ ఏడి రవి నాయక్ ఇస్లావత్ బాలాజీ నాయక్ కృష్ణ నాయక్ చంద్రమౌళి కోలాటం మాస్టర్ శివాజీ పూజారులు ప్రేమ్చంద్ నాయక్ సోమల దాదా పెద్ద ఎత్తున గిరిజన సాంప్రదాయ వస్త్రధారులతో హుజూర్నగర్ ఇందిరా సెంటర్ నుండి పాత బస్టాండ్ నుండి భారీ ర్యాలీ గా వెళ్లి టౌన్ హాల్ నందు సభ నిర్వహించడం జరిగింది.

# జిల్లా బీజేపీలో కుమ్ములాటలు

- ఎమ్మెల్సీ ఎన్నికలలో పంపకాల పంచాయతీ
- అశోక్ పెత్తనం పై పార్టీలో సీరియస్ చర్చ
- జిల్లా అధ్యక్షుడికి అశోక్ కు మధ్య గొడవ
- స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట మంచిది కాదంటున్న శ్రేణులు






**ఆదిలాబాద్ మహా :** జిల్లా బీజేపీ లో కలహాలు ముదురుతున్నాయి.జిల్లా అధ్యక్షుడి ఎంపిక దగ్గర నుండి అసంతృప్తి మొదలైంది.తిరిగి రెండోసారి పట్టం కట్టంతో మరింత రాజుకున్నాయి.తాజా ఎమ్మెల్సీ ఎన్నికలో ఇది మరింత ముదిరి పాకాన పడింది. డబ్బుల పంపిణీ విషయంలో నేతల మధ్య విబేధాలు బయట పడి రచ్చకు దారి తీసింది. ఆదిలాబాద్ జిల్లా బీజేపీ లో అంతర్గతంగా ఉన్న వర్గ విభేధాలు బయట పడుతున్నాయి. ఇప్పటికే పార్టీలో కొందరు సీనియర్లు అంటీముట్టనట్టు వ్యవహరిస్తుండటం ఒక వైపైతే ఎమ్మెల్సీ ఎన్నికలో పైసల పంపిణీ పంచాయతీ మరోవైపు పార్టీని ఇరకాటంలో పడేస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికలో పోల్ మేనేజ్ మెంట్ లో భాగంగా బూత్ కమిటీలకు డబ్బుల పంపిణీ విషయం గొడవకు దారితీసింది.ఇటీవల బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడ లోని ఓ గెస్ట్ హౌజ్ లో జిల్లా నేత మాజీ జెడ్పీటీసీ ముస్తపురి అశోక్ డబ్బుల పంపిణీ విషయంలో బూత్ కమిటీలతో సమావేశం నిర్వహించటం రచ్చ రచ్చైంది. జిల్లా అధ్య క్షుడిగా ఉన్న తనకు తెలియకుండా బూత్ కమిటీ సమావేశం నిర్వహించడంతో అధ్యక్షుడు పతంగే బ్రహ్మనంద్ నిలదీసినట్టు సమాచారం.జిల్లా ముఖ్యనేత ఆదేశాల మేరకే తను ఈ పంపకాలు చేపట్టినట్టు సదరు అశోక్ సమాధానమిచ్చనట్టు తెలుస్తోంది. అశోక్ స్థానిక ఎంపీ ఎమ్మెల్యే కు సన్నిహితుడన్నపేరుంది.అయితే పార్టీలో ఎలాంటి పదవీ లేని వ్యక్తి బూత్ కమిటీలకు డబ్బులు పంచడంపై ఇరువురి మధ్య గొడవ పెద్దగానే జరిగినట్టు చెప్పుకుంటున్నారు. దీనిపై ముఖ్య నేతల నుండి కూడా తగిన స్పందన కరువవడంతో పార్టీలో జరుగుతున్న వ్యవహారాల పట్ల అధ్యక్షుడు బ్రహ్మనంద్ అలక బూనినట్టు సమాచారం.అయితే అశోక్ హైదరాబాద్ లో వ్యాపారాలు చేసుకుంటూ కేవలం ఎన్నికల సమయంలో కనపడి హడావిడి చేయడం తప్ప మరొకటి లేదని బ్రహ్మనంద్ మద్దతు దారులు చెబుతున్నట్టు తెలుస్తోంది. అయితే బూత్ కు ఇవ్వాల్సిన డబ్బుల విషయంలో కూడా తగ్గంచి ఇచ్చినట్టు సమాచారం. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇలాంటి గొడవలు పార్టీకి అంత మంచిది కాదని శ్రేణులు అభిప్రాయపడుతున్నట్టు తెలుస్తోంది.

## ఘనంగా రామన్ జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మహా:** 1928 ఫిబ్రవరి 28న భౌతిక శాస్త్రవేత్త సి.వి. రామన్, రామన్ ఎఫెక్ట్ను కనుగొన్నందుకు గుర్తుగా, రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ ప్రకటనను సమాజం స్మరించుకోవాలని మరియు దేశంలో శాస్త్రీయ మనస్తత్వాన్ని పెంపొందించడాని ప్రోత్సహించాలని, భారత ప్రభుత్వం నిర్ణయించినప్పటి నుండి దేశంలో 1986 నుండి ఘనంగా ఫిబ్రవరి 28న రామన్ జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం జరుపుకుంటోంది. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గణిత శాస్త్రం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వృక్షశాస్త్ర విభాగాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన 'సైన్స్ ఎగ్జిబిషన్, బాగా ఆకట్టుకుంది. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వివిధ ప్రాజెక్టులను సవీవరంగా తెలియజేసి అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులతో క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రాధిక మాట్లాడుతూ... ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగొన్న తేదీని పురస్కరించుకుని భారత ప్రభుత్వం జాతీయ విజ్ఞాన దినోత్సవం ఏర్పాటు చేసిందని, అందువలన విద్యార్థులు అందరూ పరిశోధన పట్ల ఆసక్తిని పెంచుకొని నూతన ఆవిష్కరణ చేయాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సును పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ప్రత్యేకంగా మహిళా విద్యార్థులకు గత నెల రోజులుగా కళాశాల విద్య కమిషనర్ ద్వారా ఏర్పాటు చేయబడిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సును మహిళా విద్యార్థినులకు ప్రత్యేకంగా డెల్ కంపెనీ వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నామని, తాము నేర్చుకున్న కోర్సు వివరాలను మరియు అనుభవాలను వివరించారు. కోర్స్ కోఆర్డినేటర్ సంజీవకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి టిఎస్ కెసి కోఆర్డినేటర్ జి. హృదయరాజు సమన్వయకర్తగా వ్యవహరించగా, టిఎస్ కేసి మెంటార్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె సురేష్ అధ్యాపకులు డిఎస్ఎస్ఆర్ కృష్ణ, డాక్టర్ డివి రావు, డాక్టర్ సురేఖ, డాక్టర్ రచన, శ్రీకృష్ణ, డాక్టర్ వీరారెడ్డి, నరేందర్ రెడ్డి మరియు ఇతర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన కార్మికులకు ఘన సన్మానం



**జయశంకర్ భూప లపల్లి జిల్లా, మహా** భూపాలపల్లి ఏరియా కేటీకే ఓసి 3 కార్మికుడు గత 60 సంవత్సరా లుగా సింగరేణి ఉద్యోగంలో పనిచేసీ శుక్రవారం పదవి విరమణ పొందిన టి భాస్కర్, హాలర్ ఆపరేటర్ ఎండి యూసుఫ్, లను ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ విజేందర్, ఫిట్ సెక్రటరీ ఎల్ శంకర్ లు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ జగత్ రావు, సలహాదారు శ్రీనివాస్, వర్క్ మేన్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్, హరీష్, రాజు నాయక్, టెంపుల్ కమిటీ చైర్మన్ జనగా రావు శంకర్, టింబర్ మెన్ లింగయ్య, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

**కేటీకే 5 లో పదవి విరమణ పొందిన కార్మికునికి సన్మానం :**

కే టి కే 5 ఇంక్లైన్ గని ఆవరణంలో తుమ్మ టి రఘోత్తం రెడ్డి ఫ్యాన్ ఆపరేటర్ గా పనిచేస్తూ సింగరేణిలో 61 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకుని శుక్రవారం పదవి విరమణ పొందుతున్న ఆయనకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి ఘనంగా శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి ఎండి ఆసిఫ్ పాషా మాట్లాడుతూ. వారి శేష జీవితం సుఖశాంతులతో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ సత్తి, యు. కుమారస్వామి,కే.తిరుపతిరెడ్డి, టి. రమేష్, బి. శ్రీనివాస్,ఎండి . హసన్, ఎండి. సర్వర్ మియా,పి. శ్రీనివాస్, జగన్, రాజేష్, దినేష్ ,అంజి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగ్ సైన్స్ డే వేడుకలు



**ములుగు, మహా :** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు పలు ప్రదర్శనలు చేశారు. విద్యార్థుల్లో ఉన్న నూతన ఆవిష్కరణలు అబ్బురపరిచాయి. ములుగులోని బాలుర ఉన్నత పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు క్యాతం రాజేందర్, సైన్స్ క్లబ్ కోఆర్డినేటర్ శిరుప సతీష్ ఆధ్వర్యంలో విద్యార్థులు శాస్త్రీయంగా ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. డ్రాయింగ్, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా సన్ రైజర్స్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు పెట్టెం రాజు, ఈసం స్వామి, గడ్డం సారంగపాణి, సానికొమ్ము సమతలను సన్మానించారు. బిట్స్ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్స్ కొలగాని రజినీ కాంత్, గిరిగాని కవితల ఆధ్వర్యంలో విద్యార్థులు నూతన ఆవిష్కరణలను ప్రదర్శించారు. అదేవిధంగా బ్రిలియంట్, సెయింట్ ఆంథోనీస్, అరవింద, బ్రాహ్మణి ఉన్నత పాఠశాలల్లో సైన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాల ఏర్పాట్లు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ,మహా ;** సరస్వతి పుష్కరాల ఏర్పాట్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం పుష్కరాల ఏర్పాట్లపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్, దేవాదాయ, విద్యుత్ శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇరిగేషన్ 4, పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ విభాగం 7, మిషన్ భగీరథ 15, దేవస్థానం ఇంజినీరింగ్ విభాగం 28, విద్యుత్ 11 మొత్తం 65 పనులు పూర్తి చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. త్వరలో ఎన్నికల కోడ్ ముగియనున్నందున పనులు సత్వరమే చేపట్టేలా అన్ని శాఖల అధికారులు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలో జరిగే సరస్వతి పుష్కరాలు అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉన్నందున, అన్ని ఏర్పాట్లు ఏప్రిల్ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని ఇంజినీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా పుష్కరాల కోసం చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై దిశానిర్దేశం చేశారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు క్రమబద్ధంగా పూర్తి చేయాలి అన్నారు. ముఖ్యంగా స్నానఘట్టాలు, రహదారులు, తాగునీటి సరఫరా, శానిటేషన్, విద్యుత్, భద్రత, పార్కింగ్ వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పుష్కరాల నిర్వహణను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లుపై ఆయా శాఖల అధికారులు నిరాటంకంగా పర్యవేక్షణ చేయాలని, పనుల ప్రగతిపై ఎప్పటికప్పుడు సమగ్ర నివేదిక అందచేయాలని అధికారులకు సూచించారు.ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, పిఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ నిర్మల, విద్యుత్ శాఖ డీఈ పాపిరెడ్డి, దేవాదాయ శాఖ డిఈ, దేవస్థానం కార్య నిర్వహణ అధికారి, తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

**తొర్రూరు, మహా ;** ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు తమ బకాయిలు చెల్లించాలని కోరుతూ డిపో మేనేజర్ పద్మావతి కి పలు బకాయిల వివరాలతో వినతి పత్రం అందజేశారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు గట్టు ప్రభాకర్,జి.రాంచంద్రయ్య, సోమన్న లు మాట్లాడుతూ డిపో లో సుమారు 130 మందికి పైగా ఉన్నారని వీరికి 2017 నుండి పి ఆర్ సి, సవరించిన ఆర్ పి సి, ఈ. ఎల్, గ్రట్యూవిటి,టీ. ఎస్. సి ఎర్రియర్స్ తదితర బకాయిలు ఒక్కొక్కరికి వారి వారి పే స్కేల్ కు అనుగుణంగా సుమారు లక్ష రూపాయల నుండి రెండు లక్షల వరకు బకాయిలు ఉన్నాయని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని వెంటనే చెల్లింపులు జరిగేలా కోరుకుంటూ వినతిపత్రం ఇచ్చామన్నారు.కార్యక్రమంలో టి. వి స్వామి, బి. వెంకటయ్య, ఎల్లయ్య, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

### సెబీ 11వ చైర్మన్ గా

## సీనియర్ బ్యూరోక్రాట్ మూడేళ్లు కీలక పదవిలో



క్యాపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ అయిన సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా 11వ చైర్మన్ గా ఆర్థిక శాఖ కార్యదర్శి తుహిన్ కాంత పాండే ఫిబ్రవరి 28, శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత సెబీ చైర్మన్ మాదాబీ పూరీ బుచ్ స్థానంలో ఒడిశా కాడర్‌కు చెందిన 1987 బ్యాచ్ ఐఏఎస్ అధికారి తుహిన్ కాంత పాండే ను నియమించారు. సెబీ చైర్మన్ పదవికి తుహిన్ పాండే ను నియమించడానికి కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ ఇటీవల ఆమోదం తెలిపింది. పాండే బాధ్యతలు స్వీకరించిన రోజు నుంచి మూడేళ్ల కాలానికి ఆయన నియామకం ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**గడ్డు కాలంలో..**

గత కొంత కాలంగా విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (FII) తమ నిధులను భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి పెద్ద ఎత్తున ఉపసంహరించుకుంటున్నారు. దాంతో స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయి. భారీగా నష్టపోతున్నాయి. ఈ తరుణంలో తుహిన్ పాండే సెబీ అధిపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు ఈ జనవరి నుంచి రూ.లక్ష కోట్లకు పైగా ఉపసంహరించుకున్నారు.

**అత్యంత సీనియర్ అధికారి**

1987 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన తుహిన్ కాంత పాండే ఆర్థిక శాఖలో, రెవెన్యూ శాఖలో అత్యంత సీనియర్ అధికారి. ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రభుత్వ ఈక్విటీని నిర్వహించే ఆర్థిక మంత్రిత్వ శాఖలోని డిపార్ట్మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్మెంట్ (DIPAM), పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ డిపార్ట్మెంట్ (DPE)లో పాండే సుదీర్ఘకాలం పనిచేశారు. సంజయ్ మల్హోత్రా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) గవర్నర్ గా వెళ్లడంతో, జనవరి 9న ఆయన రెవెన్యూ శాఖ బాధ్యతలు చేపట్టారు.

**బడ్జెట్ రూపకల్పనలో కీలకపాత్ర**

మధ్యతరగతికి రూ.లక్ష కోట్ల మేరకు పన్ను రాయితీలు ఇచ్చిన 202526 బడ్జెట్ రూపకల్పనలో తుహిన్ కాంత పాండే కీలక పాత్ర పోషించారు. 64 ఏళ్ల నాటి ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో కొత్త ఆదాయ పన్ను బిల్లు రూపకల్పనలో కూడా ఆయన పాలుపంచుకున్నారు. డీఐపీఏఎం లో తన ఐదేళ్ల పదవీకాలంలో (అక్టోబర్ 24, 2019 నుండి జనవరి 8, 2025 వరకు) పాండే ప్రభుత్వ రంగ సంస్థల నుంచి పెట్టుబడుల ఉపసంహరణను ముందుకు తీసుకెళ్లారు.




## 2024-25 సంవత్సరానికి ఈపీఎఫ్ డిపాజిట్లపై వడ్డీ రేటు ఇదే

ఉద్యోగుల భవిష్య నిధి డిపాజిట్లపై 202425 సంవత్సరానికి 8.25 శాతం వడ్డీ రేటును ఈపీఎఫ్ఓ బోర్డు శుక్రవారం నిర్ణయించింది. 2024 ఫిబ్రవరిలో ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (EPFO) ఈపీఎఫ్ వడ్డీ రేటును 202324 సంవత్సరానికి స్వల్పంగా పెంచి, 8.25 శాతంగా నిర్ణయించింది. ఇదే వడ్డీ రేటును యథాతథంగా 202425 ఆర్థిక సంవత్సరానికి కూడా కొనసాగిస్తున్నట్లు రిటైర్మెంట్ ఫండ్ బాడీ ఈపీఎఫ్ఓ వెల్లడించింది. **22 23 లో 8.1 శాతం** ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (EPFO) 202223లో 8.15 శాతంగా ఉన్న ఈపీఎఫ్ వడ్డీ రేటును 202324 ఆర్థిక సంవత్సరానికి 8.25 శాతానికి స్వల్పంగా పెంచింది. మార్చి 2022 లో, ఇపిఎఫ్ఓ తన ఏడు కోట్లకు పైగా చందాదారులకు 202122 సంవత్సరానికి ఇపిఎఫ్ పై వడ్డీని 202021 లో గరిష్టంగా ఉన్న 8.5 శాతం నుండి 8.1 శాతానికి తగ్గించింది. ఇది నాలుగు దశాబ్దాల కనిష్టం. గతంలో 197778 సంవత్సరంలో ఈపీఎఫ్ పై వడ్డీ రేటు అత్యల్పంగా ఉండేది. **ఈ సంవత్సరం కూడా సేమ్** 202425 సంవత్సరానికి ఈపీఎఫ్ పై 8.25 శాతం వడ్డీ రేటును అందించాలని ఈపీఎఫ్ఓ అత్యున్నత నిర్ణాయక సంస్థ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (CBT) శుక్రవారం జరిగిన సమావేశంలో నిర్ణయించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. సీబీటీ నిర్ణయం తర్వాత, 202425 సంవత్సరానికి ఈపీఎఫ్ డిపాజిట్లపై వడ్డీ రేటును సమ్మతి కోసం ఆర్థిక మంత్రిత్వ శాఖకు పంపుతారు. ప్రభుత్వం ఆమోదించిన తర్వాత, 202425 సంవత్సరానికి ఈపీఎఫ్ పై లభించే వడ్డీ ఈపీఎఫ్ఓలోని ఏడు కోట్లకు పైగా చందాదారుల ఖాతాల్లో జమ అవుతుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ ద్వారా ప్రభుత్వం ఆమోదించిన తర్వాతే ఈపీఎఫ్ఓ వడ్డీ చందాదారుల ఖాతాల్లో చేరుతుంది. **2018 19లో 8.65 శాతం** 201819లో ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్లపై వడ్డీ రేటు గరిష్టంగా 8.65 శాతం ఉండేది. ఆ తరువాత 201920 ఆర్థిక సంవత్సరానికి ఏడేళ్ల కనిష్ఠస్థాయి 8.5 శాతానికి 2020 మార్చిలో ఈపీఎఫ్ఓ తగ్గించింది. ఈపీఎఫ్ఓ తన చందాదారులకు 201617లో 8.65 శాతం, 201718లో 8.55 శాతం వడ్డీ రేటును అందించింది. 201516లో వడ్డీ రేటు స్వల్పంగా పెరిగి 8.8 శాతంగా ఉంది. రిటైర్మెంట్ ఫండ్ బాడీ 201314, 201415లో 8.75 శాతం వడ్డీని ఇచ్చింది. 201112లో వడ్డీ రేటు 8.25 శాతంగా ఉంది.

### నిపుణులు సూచిస్తున్న

## 3 చిన్న షేర్లు.. నేటి కొనుగోలు కోసం




గురువారం ఏడో వరుస సెషన్‌లోనూ భారతీయ స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులకు నష్టాలు కొనసాగాయి. నిఫ్టీ 50 సూచిక 22,545 స్థాయిలో కొద్దిగా తగ్గింది. బిఎస్ఇ సెన్సెక్స్ 10 పాయింట్లు పెరిగి 74,612 వద్ద ముగిసింది. అయితే బ్యాంక్ నిఫ్టీ సూచిక 135 పాయింట్లు పెరిగి 48,743 వద్ద ముగిసింది. విస్తృత మార్కెట్‌లో గణనీయమైన అమ్మకాల ఒత్తిడి కొనసాగుతోంది. భారతీయ స్టాక్ మార్కెట్ అవుట్‌లుక్ గురించి మాట్లాడుతూ, మోతిలాల్ ఒస్వాల్‌లో వెల్త్ మేనేజ్‌మెంట్ హెడ్ ఆఫ్ రీసెర్చ్ సిద్ధార్థ్ ఖేమ్కా, "అమెరికా జిడిపి డేటా, ఇనిషియల్ జాబ్‌లెస్ క్లెయిమ్స్ డేటా తర్వాత, పెట్టుబడిదారులు ఈ రోజు వచ్చే భారతదేశ జిడిపి వృద్ధి సంఖ్యల కోసం వేచి ఉండవచ్చు. అయితే, డోనాల్డ్ ట్రంప్ కెనడా, మెక్సికోపై 25% టారిఫ్‌లు షెడ్యూల్ ప్రకారం ముందుకు సాగుతాయని ధృవీకరించడంతో, ఐరోపా యూనియన్‌పై ఇలాంటి టారిఫ్‌లను త్వరలో ప్రకటించవచ్చని భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతికూల సంకేతాల నేపథ్యంలో, రానున్న సెషన్లలో మార్కెట్లు ఒత్తిడిలో ఉండే అవకాశం ఉంది." అని వివరించారు. నిఫ్టీ 50 అవుట్‌లుక్ గురించి మాట్లాడుతూ, హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్‌లో సీనియర్ టెక్నికల్ రీసెర్చ్ అనలిస్ట్ నాగరాజ్ షెట్టి, "నిఫ్టీ స్వల్పకాలిక ధోరణి బలహీనంగా ఉంది. నిఫ్టీ స్వల్పకాలంలో దాదాపు 22400 స్థాయిల (20 నెలల EMA) వద్ద ఉన్న తక్షణ మద్దతుకు దిగే అవకాశం ఉంది. తక్షణ నిరోధం 22,625 స్థాయిల వద్ద ఉంది." అని వివరించారు.


బ్యాంక్ నిఫ్టీ అవుట్‌లుక్ గురించి అడిగినప్పుడు, అసిట్ సి. మెహతాలో ఏవీపీ టెక్నికల్ మరియు డెరివేటివ్స్ రీసెర్చ్ హృషికేశ్ యెద్వే మాట్లాడుతూ "డైలీ చార్ట్‌లో బ్యాంక్ నిఫ్టీ డోజీ క్యాండిల్ ఏర్పడింది. ఇది అనిశ్చితిని ప్రతిబింబిస్తుంది. తగ్గుదల వైపు, బ్యాంక్ నిఫ్టీ 47,840 చుట్టూ బలమైన మద్దతును కనుగొంటుంది. అయితే పెరుగుదల వైపు, 49,650 సూచికకు సవాలుగా ఉంటుంది. వర్తకులు సంభావ్య ట్రేడింగ్ అవకాశాల కోసం ఈ స్థాయిలను దగ్గరగా గమనించాలి." అని వివరించారు.

రూ. 100 కంటే తక్కువ ధరలో కొనవలసిన షేర్లు

రూ. 100 కంటే తక్కువ ధరలో ఈ రోజు ఇంట్రాడే షేర్ల గురించి, మార్కెట్ నిపుణులు హెన్సెక్స్ సెక్యూరిటీస్‌లో ఏవీపీ రీసెర్చ్ మహేష్ ఎం ఓజా, ఎస్ఎస్ వెల్త్‌స్ట్రీట్ వ్యవస్థాపకురాలు సుగంధ సచ్దేవా, లక్ష్మీశ్రీ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ సెక్యూరిటీస్‌లో హెడ్ ఆఫ్ రీసెర్చ్ అంశుల్ జైన్ ఈ మూడు షేర్లను సిఫార్సు చేశారు. ఈజీ ట్రిప్ ప్లానర్స్, మనాలి పెట్రోకెమికల్స్ మరియు సర్లా పెర్ఫార్మెన్స్ ఫైబర్స్.



# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



### ఆస్తి ఇవ్వబోనని హెచ్చరించిన తండ్రి..

## ఇంటి నుంచి కోటి చోరీ చేసిన కొడుకు

**లక్నో:** చెడు సహవాసం పట్టిన కొడుకును తండ్రి మందలించాడు. ఆస్తి ఇవ్వబోనని, ఇంటి నుంచి వెళ్లగొడతానని హెచ్చరించాడు. దీంతో ఆ కుమారుడు తండ్రిపై ప్రతీకారం తీర్చుకున్నాడు. స్నేహితులతో కలిసి ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డాడు. కోటి విలువైన డబ్బు, నగలను చోరీ చేశాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది. పాంకి ప్రాంతానికి చెందిన వ్యాపారవేత్త బట్టలకు రంగులు వేసే ఫ్యాక్టరీని నిర్వహిస్తున్నాడు. పదో తరగతి చదువుతున్న అతడి కుమారుడు తన స్నేహితులతో చెడు సహవాసం చేస్తున్నాడు. చెడ్డ పనులతో దారి తప్పుతున్నాడు. కాగా, కొడుకు తీరుపై తండ్రి ఆగ్రహం వ్యక్తం చేశాడు. చెడు సహవాసాలు మానకపోతే ఆస్తి ఇవ్వబోనని, వీలునామా రద్దు చేస్తానని, ఇంటి నుంచి పంపివేస్తానని కుమారుడ్ని హెచ్చరించాడు. దీంతో తండ్రిపై ప్రతీకారం తీర్చుకునేందుకు ఆ యువకుడు ప్లాన్ వేశాడు. ఫిబ్రవరి 27న ఆరుగురు స్నేహితులతో కలిసి సొంత ఇంట్లో చోరీకి పాల్పడ్డాడు. రూ.20 లక్షల నగదు, రూ.80 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలను దొంగిలించాడు. మరోవైపు కోటి విలువైన డబ్బు, నగలు చోరీపై ఆ వ్యాపారవేత్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ ఇంటితోపాటు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు.



### ఆయుధాల అప్పగింతకు ఇదే చివరి అవకాశం..

## గడువు పొడిగించిన మణిపూర్ గవర్నర్



**ఇంఫాల్:** మణిపూర్ ప్రజలు ఆయుధాలను అప్పగించేందుకు ఆ రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లా చివరి అవకాశం ఇచ్చారు. ప్రజలు స్వచ్ఛందంగా ఆయుధాలు అప్పగిస్తుండటంతో గడువును పొడిగించారు. ఫిబ్రవరి 20 నుంచి అమలులోకి వచ్చిన వారం రోజుల గడువు గురువారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో ఈ గడువును మార్చి 6 సాయంత్రం 4 గంటల వరకు గవర్నర్ పొడిగించారు. కొండ, లోయ ప్రాంతాల ప్రజలు అదనపు సమయం కోరడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. 'స్వచ్ఛందంగా ఆయుధాలను అప్పగించడానికి ఏడు రోజుల గడువు ముగిసింది. ఈ వ్యవధిని పొడిగించాలని లోయ, కొండ ప్రాంతాల ప్రజల నుంచి అభ్యర్థనలు వచ్చాయి. ఈ అభ్యర్థనలను నేను పరిగణనలోకి తీసుకున్నా. మార్చి 6 సాయంత్రం 4 గంటల వరకు గడువును పొడిగించాలని నిర్ణయించుకున్నా' అని అందులో పేర్కొన్నారు. కాగా, పొడిగించిన గడువులోగా భద్రతా దళాల నుంచి దోచుకున్న, చట్టవ్యతిరేకంగా కలిగి ఉన్న ఆయుధాలను అప్పగించే వారిపై ఎలాంటి శిక్షార్హమైన చర్యలు తీసుకోబోమని గవర్నర్ అజయ్ కుమార్ భల్లా మరోసారి భరోసా ఇచ్చారు. 'శాంతి, మత సామరస్యం, మన యువత భవిష్యత్తు, మన సమాజ భద్రతకు దోహదపడటానికి సంబంధిత ప్రతి ఒక్కరికీ ఇదే చివరి అవకాశం' అని తాజా ప్రకటనలో స్పష్టం చేశారు. మరోవైపు 2023 మే నుంచి మణిపూర్‌లోని మైతీ, కుకీ జాతుల మధ్య ఏడాదిన్నర కాలం పైగా ఘర్షణలు కొనసాగాయి. హింసాత్మక సంఘటనల్లో 250 మందికి పైగా మరణించగా వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఫిబ్రవరి తొలి వారంలో సీఎం ఎన్ బీరేన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను కేంద్రం విధించింది.



## బద్రీనాథ్ ఘటన బాధాకరం: ఉత్తరాఖండ్ సీఎం

**చమోలీ:** ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో ఇవాళ మంచు చరియలు విరిగిపడ్డాయి. ఆ ప్రమాదంలో సరిహద్దు రహదారుల సంస్థకు చెందిన సుమారు 50 మంది వరకు ఆ కొండచరియల్లో చిక్కుకున్నారు. బద్రీనాథ్ క్షేత్రానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న బోర్డర్ గ్రామం మానా వద్ద ఈ ఘటన జరిగినట్లు చెబుతున్నారు. ఆ రాష్ట్ర సీఎం పుష్కర్ సింగ్ ధామీ ఈ ఘటన పట్ల స్పందించారు. ఆ ఘటన బాధాకరమన్నారు. రిలీఫ్, రెస్క్యూ ఆపరేషన్ వేగంగా చేపట్టినట్లు వెల్లడించారు. కార్మికులు క్షేమంగా ఉండాలని ఆయన భగవాన్ బద్రీనాథ్‌ను ప్రార్థించారు. మొత్తం 57 మంది వర్కర్లు మంచు చరియల్లో చిక్కుకున్నారు. దీంట్లో ఇప్పటి వరకు 16 మందిని రక్షించారు. మానా గ్రామంలోని ఆర్మీ క్యాంపుకు వాళ్లను చేర్చారు. గురువారం రాత్రి బీఆర్వో క్యాంపులో 57 మంది రోడ్డు కార్మికులు ఉన్నారు. రెస్క్యూ ఆపరేషన్‌కు చెందిన ఫోటోలను రిలీజ్ చేశారు. రెస్క్యూ ఆపరేషన్‌లో మొత్తం 65 మంది వరకు పాల్గొన్నారు. కొన్ని గంటల నుంచి ఆపరేషన్ కొనసాగుతోంది. అయితే తీవ్రమైన మంచు తుఫాన్ వల్ల .. రెస్క్యూ చర్యలకు ఆటంకం కలుగుతోంది. బలమైన గాలితో పాటు అధిక స్థాయిలో మంచు కురుస్తోంది. రోడ్లన్నీ మూసుకుపోయాయి. స్నో కట్టర్‌లతో రోడ్లను ఓపెన్ చేస్తున్నారు.

### ట్రంప్‌కు ఎదురుదెబ్బ..

## ఉద్యోగుల తొలగింపు నిర్ణయాన్ని నిలిపివేసిన డిస్ట్రిక్ట్ జడ్జ్



రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టి పాలనలో దూకుడు ప్రదర్శిస్తున్న డొనాల్డ్ ట్రంప్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు విషయంలో ట్రంప్ నిర్ణయానికి డిస్ట్రిక్ట్ జడ్జి విలియం అల్సప్ బ్రేకులు వేశారు. భారీ సంఖ్యలో ఫెడరల్ ఉద్యోగులను తొలగిస్తూ ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని నిలిపివేశారు. కాగా, అమెరికా ప్రభుత్వ వ్యయాల తగ్గింపు ప్రణాళికల్లో భాగంగా పలు విభాగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగులను ట్రంప్ సర్కార్ తొలగిస్తున్న విషయం తెలిసిందే. ఈ నిర్ణయంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో అమెరికాలో ఫెడరల్ ఏజెన్సీల్లో ఉద్యోగులను తొలగించాలన్న ప్రభుత్వ చట్టవిరుద్ధమైన ఆదేశాలపై పలు యూనియన్లు, న్యాయవాద సంఘాలు దావా వేశాయి. దీనిపై తాజాగా యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ జడ్జి విలియం అల్సప్ తీర్పును వెలువరించారు. అధ్యక్షుడి నిర్ణయాన్ని నిలిపివేస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. పర్సనల్ మేనేజ్‌మెంట్ కార్యాలయానికి అలాంటి అధికారాలు లేవని న్యాయమూర్తి స్పష్టం చేశారు. తొలగింపు ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆదేశించారు. ఈ తీర్పుతో ట్రంప్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లైంది.

### జాలర్ల బోటుకు అగ్నిప్రమాదం..

## ప్రాణాలతో బయటపడ్డ 20 మంది



**ముంబై:** మహారాష్ట్రలోని అలీబాగ్ వద్ద సముద్రంలో మత్స్యకారుల బోటుఅగ్ని ప్రమాదానికి గురైంది. శుక్రవారం తెల్లవారుజామున 3 నుంచి 4 గంటల మధ్య ఈ ప్రమాదం జరిగింది. 80 శాతం బోటు ఆ ప్రమాదంలో కాలిపోయింది. అయితే బోటులో ఉన్న జాలర్లు సురక్షితంగా ఉన్నారు. ఎవరికీ గాయాలు కాలేదు. అందర్నీ రక్షించినట్లు అధికారులు చెప్పారు. అగ్ని ప్రమాదానికి గురైన బోటు నుంచి భారీగా పొగ, మంటలు వ్యాపించాయి. దేని వల్ల ప్రమాదం జరిగిందో ఇంకా స్పష్టంగా తెలియదు. బహుశా షార్ట్‌సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. బోటులో ఉన్న చేపల వల వల్ల .. వేగంగా మంటలు వ్యాపించినట్లు భావిస్తున్నారు. మండుతున్న బోటును గుర్తించిన స్థానిక జాలర్లు.. అధికారుల్ని అప్రమత్తం చేశారు. అయితే వెంటనే ఆ బోటును తీరానికి తీసుకువచ్చి మంటల్ని ఆర్పారు. సకారాక్షి గ్రామానికి చెందిన రాకేశ్ మూర్తికి ఆ బోటు చెందినట్లు పోలీసులు వెల్లడించారు.

మహా పత్రిక

WWW.MAHAADAILY.COM | సినిమా వార్తలు | MOVIE NEWS | శనివారం, హైదరాబాద్ | 01-03-2025

ANN తెలుగు





### జీ తెలుగులో 3 రోజుల పండుగ..

# వరుసగా 3 స్పెషల్స్‌తో ట్రిపుల్ బొనాంజా!

జీ తెలుగులో 3 రోజుల పండుగ.. వరుసగా 3 స్పెషల్స్‌తో ట్రిపుల్ బొనాంజా! వరుస సూపర్‌హిట్ సినిమాలు, సరికొత్త కాన్సెప్ట్‌లతో ఫిక్షన్, నాన్‌ఫిక్షన్ షోలతో అలరిస్తున్న జీ తెలుగు మరో త్రిపుల్ బొనాంజా ఎంటర్‌టైన్‌మెంట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ ఏడాది సంక్రాంతి బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాని వరల్డ్ టెలివిజ్ ప్రీమియర్‌గా ప్రసారం చేసేందుకు సిద్ధమైంది. అలాగే, జీ తెలుగులోని 16 సీరియల్స్ పోటీపడే సూపర్ సీరియల్ ఛాంపియన్ షిప్, మధ్యతరగతి కుటుంబ కథతో ప్రేక్షకులను ఆకట్టకునేలా రూపొందుతున్న లక్ష్మీ నివాసం సీరియల్‌ని ప్రారంభించనుంది. సంక్రాంతికి వస్తున్నాం మార్చి 1 (శనివారం)న సాయంత్రం 6 గంటలకు టీవీ ప్రీమియర్ కానుంది.

నటులు శ్రీకాంత్, రోజా, రాశి, డైరెక్టర్ అనిల్ రావిపూడి అతిథులుగా హాజరైన సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ గ్రాండ్ లాంచ్ మార్చి 2 (ఆదివారం) సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కానుంది. ఇక ప్రేమ, బాధ్యత, బంధాలే ప్రధానంగా సాగే సరికొత్త సీరియల్ లక్ష్మీ నివాసం ప్రారంభం మార్చి 3 (సోమవారం) రాత్రి 7 గంటలకు ప్రసారం కానుంది. ఇలా మూడు స్పెషల్స్‌తో వరుసగా మూడు రోజులు జీ తెలుగులో ట్రిపుల్ బొనాంజా ఇవ్వనుంది. దీంతో బుల్లితెర ప్రేక్షకులకు పండుగే అని చెప్పొచ్చు. ఇదిలా ఉంటే, విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో నటించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా అటు జీ తెలుగు వేదికగా బుల్లితెర ప్రేక్షకులు, ఇటు జీ5లో ఓటీటీ ఆడియెన్స్ ముందుకు రానుంది.




### నటుడిగా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న

# బాలీవుడ్ దర్శకుడు

అడివిశేష్, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న చిత్రం డెకాయిట్. ఈ సినిమాకు షానీల్ డియో కథనం దిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. లవ్ & రివేంజ్ డ్రామగా రాబోతున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ తాజాగా ఒక అప్‌డేట్ పంచుకున్నారు. ఈ సినిమాతో బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా అనురాగ్ కశ్యప్ ఫస్ట్ లుక్ విడుదల చేసింది. ఈ ఫస్ట్ లుక్ గమనిస్తే.. అనురాగ్ ఇందులో స్వామిమాల ధరించిన పోలీస్ పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. తెలుగుతో పాటు హిందీలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో అడివిశేష్ , మృణాల్ ఠాకూర్ మొదట ప్రేమికులుగా ఆ తర్వాత బద్ధ శత్రువులుగా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది.

# ఇంటర్‌నేషనల్ రేంజ్‌కి అల్లు అర్జున్..



నేషనల్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అనేది నార్త్ అమెరికాలో ఉన్న ప్రొఫెషనల్ బాస్కెట్‌బాల్ లీగ్. ఇందులో 30 జట్లు ఉంటాయి. ప్రపంచంలోని ప్రధాన ప్రొఫెషనల్ బాస్కెట్‌బాల్ లీగ్‌లలో నేషనల్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కూడా ఒకటి. ప్రస్తుతం ఈ టోర్నీకి సంబంధించి ఒక మ్యాచ్‌కి ముందు చీర్ గర్ల్స్ పుష్ప 2లోని వచ్చుండాయి ఫీలింగ్స్ పాటకు డ్యాన్స్ చేశారు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఇక ఈ వీడియో చూసిన అల్లు అర్జున్ అభిమానులు అల్లు అర్జున్ నేషనల్ కాకుండా ఇంటర్‌నేషనల్ వరకు వెళ్లిందని కామెంట్లు పెడుతున్నారు.





### శ్రీ విష్ణు బర్త్‌డే స్పెషల్.. 'మృత్యుంజయ్'

# టైటిల్ టీజర్ రిలీజ్

'సామజవరగమన' సినిమాతో ప్రేక్షకులని కడుపుబ్బా నవ్వించారు శ్రీ విష్ణు - రెబా మోనిక జాన్‌లు. ఇప్పుడీ జంట మరోసారి ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతోంది. వీరిద్దరూ కలిసి నటిస్తున్న తాజా చిత్రం మృత్యుంజయ్. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకి హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వం వహిస్తున్నాడు. నేడు శ్రీవిష్ణు బర్త్‌డే ఈ మూవీ టైటిల్ టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తుంటే ఆసక్తికర కథాంశంతో రూపొందుతున్నట్లు తెలుస్తుంది. గేమ్ ఓవర్, నేను అయిపోయిందనే వరకు అవ్వదు అనే రెండు డైలాగ్‌లతో టీజర్‌ని కట్ చేశారు మేకర్స్. సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి నిర్మిస్తున్న ఈ చిత్రంలో అయ్యప్ప శర్మ, వీర్ ఆర్యన్, సుదర్శన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. కాలభైరవ సంగీతమందిస్తున్నారు. విద్యాసాగర్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

## క్రీడా వార్తలు | SPORTS NEWS



### ప్రజ్ఞానంద

# తొలి గేమ్ డ్రా

చెక్ రిపబ్లిక్ రాజధాని ప్రేగ్ వేదికగా జరుగుతున్న ప్రేగ్ మాస్టర్స్‌లో భారత యువ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద తన తొలి గేమ్‌ను డ్రా చేసుకున్నాడు. గురువారం జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో తెల్లపావులతో బరిలోకి దిగిన అతడు.. చెక్ రిపబ్లిక్‌కే చెందిన డేవిడ్ నవారాతో మ్యాచ్‌ను డ్రాగా ముగించాడు. ప్రేగ్: చెక్ రిపబ్లిక్ రాజధాని ప్రేగ్ వేదికగా జరుగుతున్న ప్రేగ్ మాస్టర్స్‌లో భారత యువ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద తన తొలి గేమ్‌ను డ్రా చేసుకున్నాడు. గురువారం జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో తెల్లపావులతో బరిలోకి దిగిన అతడు.. చెక్ రిపబ్లిక్‌కే చెందిన డేవిడ్ నవారాతో మ్యాచ్‌ను డ్రాగా ముగించాడు. మరో భారత ఆటగాడు అరవింద్ చిదంబరం.. థాయ్ డే వాన్ (చెక్)తో మ్యాచ్‌లో ఓటమి ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకుని డ్రాతో సరిపెట్టుకున్నాడు.







# సెప్టెంబర్‌లో ఆసియా కప్?

**ఢిల్లీ:** వచ్చే ఏడాది భారత్, శ్రీలంకలో జరుగబోయే టీ20 ప్రపంచకప్‌నకు ముందు సన్నాహకంగా జరుగబోయే ఆసియా కప్ ఈ ఏడాది సెప్టెంబర్‌లో మొదలుకానుంది. ఈ మేరకు ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) ప్రతినిధి ఒకరు స్పందిస్తూ.. 'ఈ టోర్నీ సెప్టెంబర్‌లో జరుగుతుంది. భారత్ వద్ద ఆతిథ్య హక్కులున్నప్పటికీ యూఏఈ లేదా శ్రీలంకలో టోర్నీ జరిగే అవకాశముంది' అని తెలిపాడు. టీ20 ఫార్మాట్‌లో నిర్వహించనున్న ఈ టోర్నీలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, హాంకాంగ్ తలపడనున్నాయి.

# పాక్ పరువు వర్షార్పణం

రావల్పిండి: మూడు దశాబ్దాల సుదీర్ఘ విరామం తర్వాత ఐసీసీ టోర్నీ ఆతిథ్య హక్కులను దక్కించుకున్న పాకిస్థాన్.. ఒక్కటంటే ఒక్క మ్యాచ్ కూడా గెలవకుండా ఈ టోర్నీని ముగించింది. లీగ్ దశలో ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ ఓడి ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించిన పాకిస్థాన్.. సొంత అభిమానుల ఎదుట కనీసం పరువు నిలుపుకునేందుకైనా ఆడాలని ఆశపడ్డ మ్యాచ్‌పై వరుణుడు నీళ్లుచల్లాడు. రావల్పిండి వేదికగా బంగ్లాదేశ్‌తో గురువారం జరగాల్సిన మ్యాచ్‌లో టాస్ కూడా పడకుండా రద్దయింది. దీంతో ఇరుజట్లకూ తలా ఓ పాయింట్ దక్కినా గ్రూప్-ఏలో పాకిస్థాన్.. నాలుగో స్థానంలో అట్టడుగు స్థానంలో నిలవడం గమనార్హం. బంగ్లాదేశ్ మూడో స్థానంతో సరిపెట్టుకుంది.



### గుజరాత్

# గెలుపు బాట

**బెంగళూరు:** వరుసగా రెండు ఓటముల తర్వాత మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 3వ సీజన్‌లో గుజరాత్ జెయింట్స్ మళ్లీ గెలుపు బాట పట్టింది. గురువారం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్.. 6 వికెట్ల తేడాతో నెగ్గింది. బంతితో సమిష్టిగా రాణించిన గుజరాత్.. మొదట బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీని నిర్ణీత 20 ఓవర్లలో 125/7 కే కట్టడిచేసింది. కనిక అహూజా (28 బంతుల్లో 33, 1 ఫోర్, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్ కాగా రఘ్వి బిస్త్ (22), జార్జియా వర్హెమ్ (20 నాటౌట్) ఆర్‌సీబీ గౌరవప్రదమైన స్కోరు చేసేందుకు సాయపడ్డారు. గుజరాత్ బౌలర్లలో తనూజా కన్వర్ (2/16), డియాండ్ర డాటిన్ (2/31), కాశ్వీ గౌతమ్ (1/17) ప్రత్యర్థిని కట్టడి చేశారు. ఈ సీజన్‌లో దూకుడుమీదున్న బెంగళూరు స్టార్ బ్యాటర్ ఎలీస్ పెర్రీ డకౌట్ అయింది. డబ్ల్యూపీఎల్‌లో 22 ఇన్నింగ్స్‌లు ఆడిన ఆమెకు డకౌట్ అవడం ఇదే ప్రథమం. జెయింట్స్.. 16.3 ఓవర్లలోనాలుగు వికెట్లు కోల్పోయి ఛేదనను పూర్తిచేసింది. మూనీ (17), డియోల్ (5) నిరాశపరిచినా ఆ జట్టు సారథి ఆష్లీ గార్డ్‌నర్ (31 బంతుల్లో 58, 6 ఫోర్లు, 3 సిక్సర్లు) మరోసారి కెప్టెన్ ఇన్నింగ్స్‌తో గుజరాత్‌ను విజయపథాన నిలిపింది. లిచ్‌ఫీల్డ్ (30 నాటౌట్) ఆమెకు అండగా నిలిచింది. డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన బెంగళూరుకు ఆడిన ఐదు మ్యాచ్‌లలో ఇది వరుసగా మూడో ఓటమి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com